# చినుకు పడితే చిత్తడే...
# అధికారులు పట్టించుకోండి అయ్యా

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్**
**బాపట్ల సెప్టెంబర్ 21**



బురదమయమైన నీటి కుంటల్లో బస్ స్టాప్ వద్ద నిల్చున్న ప్రయాణికుల ఆవేదన అర్థం చేసుకొని అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.పిట్టలవానిపాలెం బస్ స్టాప్ నిర్వహణ అధ్వాన్నంగా ఉంది, ముఖ్యంగా వర్షాకాలంలో, ప్రజా రవాణాపై ఆధారపడే ప్రయాణికులు బురద గుంటలలో నిలబడవలసి వస్తుంది లేదా బస్సు వచ్చినప్పుడు తడిసి మురికిగా మారే ప్రమాదం ఉంది.ప్రతి వర్షాకాలంలో ఇది ఒక పీడకల అని పిట్టలవానిపాలెం నుండి రోజువారీ ప్రయాణికులు తెలిపారు. గత ప్రభుత్వంలో నాసిరకమైన మరమ్మత్తులు చేసి ప్రయాణికుల కన్నీళ్లు తుడిచారని కూటమి ప్రభుత్వంలో శాశ్వతంగా ఉండిపోయే సిసి రోడ్లతో అత్యాధునిక వసతులు కల్పించాలని కోరారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల । ప్రకాశం । నెల్లూరు

# అంతా ఆన్ లైన్ మయం...!

**గ్రామాలకు పాకిన డిజిటల్ మార్కెటింగ్**
**ఆఫర్ల వైపే మొగ్గు -గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఆన్లైన్ వ్యాపారాలే**
**సొమ్ము చేసుకుంటున్న కంపెనీలు...**





డిజిటల్

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, నెల్లూరు సెప్టెంబర్ 21**

ఒకప్పుడు ఏ వస్తువు కొనాలన్నా షాపులకు వెళ్ళి ఒకటికి పది సార్లు ఆలోచించి, వస్తువు నాణ్యత పరిశీలించి కొనుగోలు చేసేవాళ్ళు. కానీ నేటి ఆధునిక డిజిటల్ ప్రపంచంలో ఎక్కడ చూసినా, ఎవరి నోట విన్నా వినపడే మాట ఎక్కడ కొన్నావు అంటే ఆన్లైన్ లో ఆఫర్ లో ఆర్డర్ పెట్టాను అని మాటే వినపడుతుంది. సరే ఆన్లైన్ వ్యాపారం గాని, ఆన్లైన్ ఆర్డర్ లు గాని ఎక్కడో హైదరాబాద్,విజయవాడ లాంటి పెద్ద నగరాల్లో చూసేవాళ్ళం. కానీ ఇప్పుడు ఆన్లైన్ వ్యాపారం మారుమూల పల్లె కు సైతం పాకింది అనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరి చేతిలో చరవాణి అదే సెల్ ఫోన్ ఉంది కదా.. ఇప్పుడు ఏ వస్తువు కొనాలన్నా ముందుగా ఆన్లైన్లో ధరలు చూసి కొందరూ, మరికొందరూ షాప్ వరకు వెళ్ళే అవసరం ఏమి ఉంది అంటూ అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లలో ఆర్డర్ పెట్టీ, నచ్చితే ఉంచడం లేదంటే తిరిగి పంపడం చేస్తున్నారు. అసలు ఈ ఆన్లైన్ అని పిలవబడే డిజిటల్ మార్కెటింగ్ గురించి తెలుసుకుందాము....

**డిజిటల్ మార్కెటింగ్ ఎందుకు అవసరం...?**

ఇది ఆధునికత యుగం ఈ ఆధునిక కాలంలో ప్రతిదీ ఆధునీకరించబడింది. ఈ క్రమంలో ప్రతిచోటా ప్రబలంగా ఉన్న ఈ ఆధునికతలో ఇంటర్నెట్ కూడా ఒక భాగం. మార్కెటింగ్ ఇంటర్నెట్ ద్వారా పనిచేయగలదు.

ప్రతి వ్యక్తి ఇంటర్నెట్ కనెక్ట్ అయ్యారు. వారు దానిని ప్రతి ప్రదేశంలో సులభంగా ఉపయోగించవచ్చు. మీరు ఎవరినైనా కలవమని అడిగితే, నాకు సమయం లేదని వారు చెబుతారు,కాని సోషల్ సైట్లో, మీతో మాట్లాడటానికి వారికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఈ విషయాలన్నీ చూస్తే, ఈ యుగంలో డిజిటల్ మార్కెటింగ్ తన స్థానాన్ని సంపాదించుకుంటోంది. ప్రజలు తమ సౌలభ్యం ప్రకారం తమ అభిమాన, అవసరమైన వస్తువులను ఇంటర్నెట్ ద్వారా సులభంగా పొందవచ్చు. ఇప్పుడు ప్రజలు మార్కెట్కు వెళ్లడం మానేసారు. అటువంటి పరిస్థితిలో, డిజిటల్ మార్కెటింగ్ వ్యాపారం వైపు మొగ్గు చూపుతున్నారు. డిజిటల్ మార్కెటింగ్ ఒకే రకమైన వివిధ రకాలను తక్కువ వ్యవధిలో చూపించగలదు. వినియోగదారులు తమకు నచ్చిన వాటిని త్వరగా కొనవచ్చు. దీని ద్వారా, వినియోగదారుడు వస్తువులను ఆస్వాదించడానికి మార్కెట్ కి వెళ్లి రావడానికి సమయం ఆదా అవుతుంది. ప్రస్తుత ఉద్రిక్తతలో ఇది అవసరమైంది. వ్యాపారి కూడా వాణిజ్యంలో సహాయం పొందుతున్నాడు. అతను తక్కువవ్యవధిలో ఎక్కువ మందితో కనెక్ట్ అవ్వగలడు, తనఉత్పత్తి యొక్కలక్షణాలను వినియోగదారునికి తెలుపుతాడు.

**ప్రస్తుత కాలంలో డిజిటల్ మార్కెటింగ్ డిమాండ్...?**

మార్పు అనేది జీవిత నియమం, ఇది అందరికీ తెలుసు. మొదటిసారి నేటి జీవితంలో ఈ రోజు ఇంటర్నెట్ యుగం ఎంత మారిపోయింది. అన్ని వర్ణాల ప్రజలు ఈ రోజు ఇంటర్నెట్ అలవాటు పడ్డారు. వీటన్నిటి కారణంగా ప్రజలందరినీ ఒకే చోట సేకరించడం చాలా సులభం, ఇది మొదటిసారి సాధ్యం కాలేదు. ఇంటర్నెట్ ద్వారా వ్యాపారవేత్తలు, కస్టమర్ల కనెక్షన్ను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు.

**అసలు డిజిటల్ మార్కెటింగ్ ఎన్ని రకాలు...**

సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్. ఇది మీ వెబ్సైట్ను సెర్చ్ ఇంజన్ ఫలితాల ఎగువన ఉంచే సాంకేతిక మాధ్యమం, ఇది సందర్శకుల సంఖ్యను పెంచుతుంది.

**సోషల్ మీడియా...:** సోషల్ మీడియా ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, లింక్డ్ఇన్ వంటి అనేక వెబ్సైట్లతో రూపొందించబడింది. సోషల్ మీడియా ద్వారా, ఒక వ్యక్తి తన అభిప్రాయాలను వేలాది మందిప్రజల ముందు వ్యక్తపరచవచ్చు.

**ఇమెయిల్ మార్కెటింగ్...:** ఇ-మెయిల్ మార్కెటింగ్ అంటే మీ ఉత్పత్తులను ఏ కంపెనీకి ఇ మెయిల్ ద్వారా పంపించడం. ప్రతి కంపెనీకి ప్రతి విధంగా ఇమెయిల్ మార్కెటింగ్ చాలా అవసరం, ఎందుకంటే ఏ కంపెనీ అయినా వినియోగదారులకు సకాలంలో కొత్త ఆఫర్లు మరియు డిస్కౌంట్లను ఇస్తుంది, దీని కోసం ఇమెయిల్ మార్కెటింగ్ ఒకసులభమైన మార్గం.

**యూట్యూబ్ ఛానల్...:** సోషల్ మీడియా అనేది ఒక మాధ్యమం, దీనిలో వ్యాపారులు తమ ఉత్పత్తుల గురించి ప్రజలకు నేరుగా తెలియజేయవచ్చు. ఎక్కువ జనాభా అనుసరించే ప్లాట్ ఫాం యూట్యూబ్.

# ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలి



**స్టాఫ్ పరిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 21**

యర్రగొండపాలెం పట్టణంలోని ఎస్టీ కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఉప్పలపాటి యేసేబు ఆధ్వర్యంలో కాలనీ వాసులు టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు వినతి పత్రం అందజేశారు. శనివారం ఇది మా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గూడూరి ఎరిక్షన్ బాబు ఎస్టీ కాలనీలో ఇంటింటికి తిరిగారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో ప్రజలలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సంధర్భంగా ఎరిక్షన్ బాబుతో కాలనీ వాసులు మాట్లాడుతూ ఎస్టీ కాలనీలో వివిధ వర్గాలకు చెందిన 250 కుటుంబాల వారు నివసిస్తున్నామని తెలిపారు. మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. గత పది సంవత్సరాల నుంచి తమ కాలనీకి హిందూ శ్మశాన వాటిక సమీపంలో ఉన్న డీప్ బోరు నుంచి పంచాయితీ వారు నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అయితే వర్షం పడినప్పుడల్లా నాలుగైదు రోజులు పాటు నీరు కలుషితమై దుర్వాసన కొడుతూ వాడుకోవడానికి వీలు లేకుండా ఇబ్బంది పడుతున్నామన్నారు. ప్రత్యామ్నాయ నీటి మార్గం లేకపోవడంతో ఆ నీటినే వాడుకుంటూ గజ్జి, తామర తదితర చర్మ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పంచాయితీ కార్యాలయం వెనుక ఉన్న స్థలంలో డీప్ బోరున ఏర్పాటు చేసి ఎస్టీ కాలనీ వాసులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఎరిక్షన్ బాబు త్వరలోనే డీప్ బోరును ఏర్పాటు చేసి కాలనీ వాసుల నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి యనుముల నాగేశ్వరరావు, టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్ రెడ్డి, నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, చిట్యాల వెంగళరెడ్డి, మంత్రు నాయక్, కాకర్ల కోటయ్య, చీదెళ్ల నాగేశ్వరరావు, మస్తాన్ వలి, చేదురి కిశోర్ తెలుగు యువత నాయకులు షేక్ వలి, తో పాటు ఎస్టీ కాలనీ వాసులు షేక్ ఖాసిం, వెంకట్రావు గౌడ్, ఖాసింపీరా, శ్రీను, మురళి, నాగూర్, జాని, బుజ్జమ్మ, షమీముల్లా, ఫాతిమా, హుస్సేన్ బీ, కాసింబి,తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రజా సంక్షేమ ప్రభుత్వం

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు.**
**గుడ్లూరులో సందడిగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం.**
**భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు**
**కూటమిరాకతో ప్రాణం పోసుకున్న పంచాయితీలు.**
**గుడ్లూరు పంచాయతీకి ఇటీవల 15 లక్షల విడుదల.**
**గత ప్రభుత్వంలో కూటమి నేతలపై పెట్టిన**
**అక్రమ కేసులు డిసెంబర్ నెలలోగా రద్దు.**










**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 21**

రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని, కొన్ని నెలలలోనే సంక్షేమ పాలనతో ప్రజల చేత ఇది మంచి ప్రజా సంక్షేమ ప్రభుత్వం అని అనిపించుకుంటున్నదని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం 2వ రోజు కార్యక్రమం మండల కేంద్రమైన గుడ్లూరులో శనివారం ప్రారంభించగా, ప్రభుత్వ మెయిన్ పాఠశాల వద్ద జరిగిన ప్రజా వేదికలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని 100 రోజుల పాలన గురించి వివరించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 100 రోజుల ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగా డీఎస్సీ" , ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. సుపరిపాలన అందించటమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొత్త ప్రభుత్వంలో పంచాయతీలు తిరిగి ప్రాణం పోసుకుంటున్నాయని, గుడ్లూరు పంచాయతీకి ఇటీవల 15 లక్షల రూపాయలు విడుదలయ్యారని ఎమ్మెల్యే చెప్పారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన సుమారు 400 ఇళ్లకు బిల్లులు రావాల్సి ఉందని, అవన్నీ త్వరలోనే క్లియర్ అవుతాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పెండింగ్ బిల్లులు కూడా చెల్లించమని ఆదేశాలిచ్చిన గొప్పనేత చంద్రబాబు గారని తెలిపారు. అలాగే గ్రామాల్లో మూడు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇల్లు లేని పేదలకు త్వరలో స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆర్.డీ.ఎస్.ఎస్ ద్వారా గ్రామాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు మార్చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం తెలుగుదేశం, జనసేన నాయకులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని, వారిపై పెట్టిన అక్రమ కేసులను డిసెంబర్ నెలలోగా రద్దయిపోతాయని అన్నారు. ప్రజలను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా పనులు చేయాలని ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. న్యాయమైన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలని, ప్రతి విషయంలో ప్రజలకు జవాబుదారీగా ఉండాలని అన్నారు. అంతకుముందు గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో పలువురు ఇళ్లకు వెళ్లి, వందరోజుల పాలన ప్రగతిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వివరించి కరపత్రాలు అందజేశారు. చివరగా ప్రజావేధిక వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును, అంగన్వాడీ పోషకాహార స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించి, గర్భవతులకు పౌష్టికాహారాన్ని ఎమ్మెల్యే తన చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యేను బీజేపీ, జనసేన నేతలు శాలువాతో సత్కరించగా, కొందరు విజయవాడ వరద వృద్ధితికి సహృదయంతో చెక్కులు అందజేశారు. అనంతరం ప్రజలు వారికి ఉన్న సమస్యలపై పలు అర్జీలను ఎమ్మెల్యేకు స్వయంగా అందజేశారు. తదనంతరం స్థానిక రెవిన్యూ కార్యాలయానికి వెళ్లి రెవిన్యూ సమస్యలపై చర్చించారు. గుడ్లూరుతోపాటు మండల వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో గుడ్లూరు జనసంద్రంగా మారింది. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ స్వర్ణ, ఉపాధి హామీ పథకం ఏపీడి బాబురావు, పశుసంవర్ధక శాఖ ఏడి సురేష్, ఐసీడీఎస్ సీడీపీఓ టీ.అరుణ, సూపర్వైజర్లు, వివిధ శాఖల మండల అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, సర్పంచ్ పాలకీర్తి శంకర్, ఎంపీటీసీలు చెన్నారెడ్డి వరమ్మ, గోచిపాతల స్రవంతి, గ్రామ టిడిపి అధ్యక్షుడు పువ్వాడి శ్రీనివాసులు, పార్టీ నాయకులు పువ్వాడి వేణు, రావూరి వేణు, కాపులూరి మాల్యాద్రి(ఆరేళ్ళ), మేకపోతులు రాఘవయ్య, చెన్నారెడ్డి మహేష్, దామా వెంకటేశ్వర్లు, కాపులూరి శ్రీను, బిజెపి మండల అధ్యక్షుడు ఇన్నమూరి సుధాకర్, జనసేన నాయకులు అన్నంగి చలపతి, మూలగిరి శ్రీనివాసులు, అమిరిశెట్టి మాధవ, భైరవరపు రాజశేఖర్, కుంచాల అంకమ్మరావు, సుధాకర్, శివ, మాలకొండయ్య, శంకర్, మండలంలోని పలు గ్రామాల టిడిపి నేతలు, అభిమానులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ముత్తు వీడని ప్రభుత్వ అధికారులు



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 21**

పిట్టలవానిపాలెం మండలంలోని కొన్ని గ్రామాలలో ప్రభుత్వ అధికారులకు వైఎస్ఆర్సిపి అభిమానం ఇంకా వెంటాడుతూనే ఉంది ప్రభుత్వం మారి వందరోజులు పూర్తయినప్పటికీ గత జ్ఞాపకాలను మాత్రం విడవటం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయినప్పటికీ పిట్టలవానిపాలెం మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలలో గత ప్రభుత్వ జ్ఞాపకాలు చెరగని విధంగా అధికారులు చర్యలు చేపట్టినట్లు ఉన్నారు ఇందుకు ఉదాహరణగా భవనం వారి పాలెం గ్రామ సచివాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటంతో నవరత్నాలు వాల్పోస్టర్ను నేటికీ తొలగించలేదు గ్రామ కార్యదర్శి ప్రతిరోజు కార్యాలయానికి వస్తూ వెళుతూ ఉంటారు చిన్న విషయం తెలియకపోవడం ఏమిటని గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకు వెళితే చేస్తారో చేయరో అనే సందిగ్ధంలో నిమగ్నమయ్యారు ఇప్పటికే గ్రామస్థాయిలో టిడిపి నాయకులకు పనులు చేయడంలో నిర్లక్ష్య వైఖరి కనిపిస్తున్నట్లు సమాచారం ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయికి తీసుకు వెళ్లేందుకు గ్రామానికి చెందిన పలువురు టిడిపి నాయకులు సిద్ధమవుతున్నట్లు సమాచారం ఉన్నతాధికారులు పరిశీలించి సంబంధిత అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.

## తిరుమలలో జరిగిన అపచారం యావత్ హిందూ ధర్మం పై జరిగిన దాడిగా పరిగణిస్తున్నాము..బృందావనం గోపి చంద్



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 21:**

పరమ పవిత్రమైన తిరుమల క్షేత్రంలో స్వామివారి ప్రతిరూపంగా భావించే స్వామివారి లడ్డు ప్రసాదంలో కమిషన్లకి కక్కుర్తి పడి కల్తీ నెయ్యిని అందునా జంతు వ్యర్థాలతోటి తయారు చేసిన నూనె నుండి తీసిన నెయ్యిని వాడటం ఎంతో బాధాకరం స్వామివారికి ప్రపంచవ్యాప్తంగా ఎందరో కోట్లమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ చర్యని తీవ్రంగా ఖండిస్తున్నాము అని అర్చక సేవా సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బృందావనం గోపీచంద్ తెలియజేశారు అలాగే స్వామివారికి జరిగే కైంకర్యాలలో కూడా గత ఐదు సంవత్సరాలలో ఎన్నో లోపాలు జరిగాయని తెలిసి ఎంతో విచారిస్తున్నాము ఇటువంటి సమయాలలో హిందూ సంఘాలు ధార్మిక పరిషత్తులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ కూడా ఏకతాటిపైకి వచ్చి ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించాల్సిన బాధ్యత అందరికీ ఉంది, ఈ కల్తీ వ్యవహారంలో ఏ అధికారి గానీ ఏ రాజకీయ నాయకుడు గానీ ఎవరైనా సరే ఆ భగవంతుడు విధించే శిక్షకి సిద్ధంగా ఉండాలి రాజకీయ పార్టీలు గాని రాజకీయ నాయకులు గానీ హిందువుల యొక్క మనోభావాలతోటి ఆడుకో వద్దు అని తెలిపారు, ఈ సమావేశంలో అనంత చక్రవర్తి, పరిమి సాయి,ఆమంచి దత్తాత్రేయ శర్మ, విజయ రామ్ గోపాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో మహిళల స్వచ్ఛతాహి ప్రదర్శన




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 21**

పొదిలిలో శనివారం నాడు మహిళలు స్వచ్ఛ తాహి ప్రదర్శన నిర్వహించారు పరిసరాల పరిశుభ్రత తో పాటు తమ ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ డ్వాక్రా మహిళలు ర్యాలీ జరిపారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, ఏపిఎం మాణిక్యరావు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముండ్ల పాడు జూనియర్ కాలేజ్‌లో మొక్కలు నాటి న బీజేపీ నాయకులు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్21**



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్య క్రమాలు (సేవా పక్వడ్) జాతీయ, రాష్ట్ర జిల్లా పార్టీ పిలుపు మేరకు గిద్దలూరు మండలము ముండ్ల పాడు లోని గంజి వీర భద్రయ్య ఎయిడెడ్ జూనియర్ కాలేజీ లో శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యం పర్యావరణ సమతుల్యం ,గ్రీనరీ,కాలుష్య నివారణ,సకాలము లో వర్షాలు కురవాలని,తాగు సాగు నీటికి ఇబ్బంది పడకుండా ఉండడం కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్య క్రమం లో రాష్ట్ర కిసాన్ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా ఓ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి బాధూళ్ల, యువ నాయకులు కె కృష్ణ పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవా" క్యాంపెయిన్ కింద క్లీన్లీ మెగాడ్రైవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ










**పెన్ పవర స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 21:**

మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత" అనే అంశంలో స్వచ్ఛత హి సేవ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ శనివారం బాపట్ల లో 11వ వార్డ్ టీచర్స్ కాలనీ,12వ వర్డ్ వెంగళ విహార్,స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు. టీచర్స్ కాలనీ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్ని శుభ్రం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మొక్కలు నాటి పారిశుద్ధ్య శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ స్వచ్ఛత అభియాన్‌పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే తడి, పొడి చెత్తను వేరుచేయాలని కోరారు. స్వచ్ఛమైన గాలి, నీరు ఆహారాన్ని అందించే వృక్షాలను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలనే సంకల్పాన్ని తీసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు గోలపల శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, మున్సిపల్ సిబ్బంది సానిటరీ సిబ్బంది సానిటరీ కార్మికులు పాల్గొన్నారు.

## వందరోజుల పాలనలో సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం

- బాపట్ల డి ఎల్ డి ఓ సువార్త పిట్టలవానిపాలెం మండలం భవనవారిపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 21:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పిట్టలవానిపాలెం మండలం భవనం వారి పాలెం గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా బాపట్ల డి ఎల్ డి వో సువార్త మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు ప్రధానంగా మూడు వేల రూపాయల పింఛను 4000 రూపాయలు పెంచి ఒకటో తేదీని ఇంటింటికి ఇవ్వడం జరుగుతుందన్నారు ఇదేవిధంగా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కోసం తొలి సంతకం చేసినట్లు గుర్తు చేశారు ఇటీవల విజయవాడలోని వరదల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వరదనీటిలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం అభినందనీయమన్నారు వందరోజుల కాలంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించడంతోపాటు వందరోజుల పాలన పై ప్రచురించిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మోదుగుల శివ నాగేశ్వరి , టిడిపి క్లస్టర్ ఇంచార్జి ఆరో వార్డు సభ్యులు శంకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు చక్రధర్ రెడ్డి టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## వరద బారిన పడిన చింతమోటు ప్రజల కష్టాలు వర్ణనాతీతం

### 300 కుటుంబాలకు కిట్లు పంపిణీ

**భట్టిప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 21:**



ఇటీవల సంభవించిన కృష్ణానది వరదలలో లంక గ్రామాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు వర్ణనాతీతము అని ప్రకాశం జిల్లా వేటపాలెం ఏ. పి.ఎమ్ శ్రీనివాసులు అన్నారు. స్థానికి శాసన సభ్యులు నక్కా ఆనంద్ బాబు సలహా మేరకు మా నియోజకవర్గ ప్రజలు భట్టిప్రోలు,కొల్లూరు మండలాలు పూర్తిగా వరదతో నష్టపోయాయని కావున మానవతా దృక్పథంతో ప్రతిఒక్కరు స్పందినాచాలని పిలుపునిచ్చారు.ఆ పిలుపుని అందుకుని,పుట్టిన ఊరి కోసం ఏదో ఒకటి చెయ్యాలని ఆ గ్రామ వాసి శొంఠి.పూర్ణచంద్రరావు సీ.సీ కృషి మరియు సహకారం తో భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామంలో శుక్రవారం వరద బాధితులకు దుస్తుల కిట్టును వేటపాలెం మండల సమైక్య మరియు వివో ఏ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కారంకివెంకయ్య మాట్లాడుతూ మా గ్రామం లో పంటలు,పశువులు,గృహాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి కావున మా శాసనసభ్యులు ఆనంద్ బాబు చొరవతో అన్ని విధాలా మమ్మలి ఆదుకుంటున్నారు అని తెలియజేసారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కారంకి. వెంకయ్య,మాజీ ఎంపీ టీ సి శొంఠి.సుబ్బారావు,ఉప సర్పంచ్ శొంఠి.రామకృష్ణ, శొంఠి. నాని,లుక్కా. బాలయ్య, బొర్రా.రమణయ్య పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులను ప్రశ్నించే అధికారం మీకు లేదు

- బాపట్ల డిఎల్డిఓ సువార్త భవనం వారి పాలెం గ్రామ సచివాలయంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఘటన



**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 21:**

అధికారులు సక్రమంగా పనిచేయకపోయినా సమయానికి రాకపోయినా ప్రశ్నించే బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులపై అధికారులు విరుచుకు పడటం గ్రామస్తులకు విస్మయానికి గురిచేసింది పిట్టలవానిపాలెం మండలం భవన్ వారి పాలెం గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి కొందరి అధికారులు హాజరు కాలేదు మరికొందరు ఆలస్యంగా వచ్చారు ఈ విషయంపై టిడిపి క్లస్టర్ ఇంచార్జి మోదుగుల శంకర్ రెడ్డి ప్రశ్నించడంతో డి ఎల్ డి ఓ చంద్ర సువార్త తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మండల స్థాయి అధికారులను ప్రశ్నించే అధికారం మీకు లేదు అంటూ హుకుం జారీ చేశారు మండల స్థాయి అధికారులు ఎప్పుడైనా వస్తారు ఎప్పుడైనా వెళ్తారు అంతేకానీ మీరు ప్రశ్నించడం ఏమిటి అని తప్పు పట్టారు సమావేశంలో ఉన్న కొందరు అధికారులు గ్రామస్తులు ఆశ్చర్యానికి గురి అయ్యారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన అధికారులు ఈ విధంగా ప్రవర్తించడంపై ప్రజలు విస్మయానికి గురయ్యారు గ్రామస్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు ప్రజలకు సమాధానం చెప్పే విధానం ఇదేనా అంటూ పలువురు బహిరంగ చర్చించుకుంటున్నారు ఈ విషయంపై జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

### వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి పి శ్రీధర్ -సీఐ,ఎస్ఐ లను అభినందించిన డి.ఎస్.పి

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 21**




కావలి పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కావలి డిఎస్పి పి శ్రీధర్ తెలిపారు. శనివారం డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇటీవల బుడంగుంటలోని జగనన్న కాలనీలో కావలి రూరల్ పోలీసులు తనిఖీలు చేపట్టగా నాలుగు కిలోల గంజాయి ప్యాకెట్లు దొరికాయని అన్నారు. కావలి రూరల్ సీఐ జి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై తిరుమలరెడ్డి సిబ్బంది విచారణ చేపట్టగా బుడంగుంట గ్రామానికి చెందిన గోసల గోపికృష్ణ 21 సం,, తండ్రి మాధవరెడ్డి , అల్లడి మణి 21 సం,, తండ్రి రమణయ్య, ముసునూరుకు చెందిన సుధర్తి అన్వేష్ 20 సం,, తండ్రి మాలకొండయ్య, ఈ ముగ్గురు వ్యక్తులు విశాఖపట్నం జిల్లా పాడేరు ఏజెన్సీ ప్రాంతం నుంచి కావలికి గంజాయి తీసుకువచ్చి చిన్న ,చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతున్నట్లు తెలిపారు. వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ ఆకతాయిగా ఈ ముగ్గురు వ్యక్తులు తిరుగుతున్నట్లు చెప్పారు. వీరు బెంగుళూరుకు వెళ్లేందుకు బుడంగుంట జంక్షన్ లో సిద్ధంగా ఉండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. కావలి సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు, విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని డి.ఎస్.పి కోరారు. ఈ కేసును విచారించిన కావలి రూరల్ సీఐ జి రాజేశ్వరరావు, ఎస్సై సిహెచ్ తిరుమలరెడ్డి, కానిస్టేబుల్ ఆర్ రాజయ్య, రాజేష్, ప్రసాద్, జె అయోధ్య కుమారులను డిఎస్పి ఈ సందర్భంగా అభినందించారు.

## పౌష్టికాహార మహోత్సవం





**దొనకొండ సెప్టెంబర్ 21 పెన్ పవర్**

దొనకొండ మండలంలో బాధాపురం-1 మరియు బాధాపురం-2 అంగన్వాడి సెంటర్ లో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని ఆద్వర్యంలో పౌష్టికాహార మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ డి. సుభాషిని మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని చెప్పారు తద్వారా పిల్లలు ఆరోగ్యకరంగా పుడతారని స్థానికంగా దొరికే మునగాకులో ఎక్కువ పోషక విలువలు ఉంటాయని తెలియపరిచారు అన్ని పోషక విలువలు కలిగిన పిండి మరియు గుడ్లు, ఆకుకూరలు, పాలు, రాగులు, సొద్దులు, పౌష్టికాహారాలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విన్యాసమ్మ, ఎమ్మెల్ హెచ్ పి రూతు, ఏఎన్ఎం ఇందిరా దేవి, అంగన్వాడి కార్యకర్తలు డిఎల్. నర్సమ్మ, బి. కుమారి మరియు ఆయలు ఆశ వర్కర్ మరియు గర్భిణీలు బాలింతలు గ్రామ ప్రజలు పాల్గొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## తిరుమల లడ్డు పవిత్రత కు అపచారం చేసిన వారి మీద చర్యలు తీసుకోవాలి

**బీజేపీ నాయకులు**




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 21**

హిందూ ధార్మిక క్షేత్రం మైన తిరుమల లో కోటానుకోట్ల వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలపై దెబ్బతీస్తూ స్వామివారి లడ్డులో నిషేధిత నూనెలవాడి తిరుమల పవిత్రతను దెబ్బతీ సేందుకు ప్రయత్నించిన నాటి పాలకులు ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టం అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయశంకర్ డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో గత ప్రభుత్వం లో తిరుమల లడ్డు తయారి లో నిషేధిత నూనెలు వాడినట్టు ల్యాబ్ టెస్టింగ్ లో బయటపడటం చాలా బాధాకరం అని,కోట్లాది మంది హిందూ,తిరుమల వెంకటేశ్వర స్వామి భక్తుల విశ్వాసానికి భంగ పరచిన అధికారులను అప్పటి ప్రభుత్వ పెద్దల పై చట్ట పరంగా విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తు లో ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని తహాశీల్దార్ కు వినతి పత్రము సమర్పించారు . ఈ కార్య క్రమం లో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,రమేష్, కె కృష్ణ పాల్గొన్నారు.

## వరద బాధితుల పలమనేరు బేరిసంఘం విరాళం

**పలమనేరు సెప్టెంబరు 21,(పెన్ పవర్):**

వరదభాధితుల సహాయార్థం పలమనేరు భేరిసంఘం నాయకులు 50వేల రూపాయల చెక్కును నియోజకవర్గ ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి కు అసంఘం సభ్యులు శనివారం అందించారు. ఆమేరకు పలమనేరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో భేరిసంఘ అధ్యక్షులు బీఆర్సి కుమార్, ప్రధాన కార్యదర్శి జగన్నాధం,ట్రెజరర్ సోమశేఖర్,మరియు నాయకులు కూర్నిపల్లి గవన్న,బాలన్న,రెడ్డెప్ప, మల్లి,ప్రణీత్, ప్రవీణ్, బాలాజీ తదితరులు రూ. 50వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయానిదికి పంపాలని ఎమ్మెల్యేను కోరారు.



# మంచి ప్రభుత్వాన్ని ఆదరించి, ఆశీర్వదించండి

రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి -అరాచక పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించి సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం.

గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయని విధంగా పాలన సాగిస్తూ అందరి అభిమానాలు పొందుతున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం.

కొమరోలు గ్రామపంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చి దిద్దేందుకు కృషి -కొమరోలు మండల సమస్యలను పరిష్కరించేందుకు తాను అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాను.

గత ప్రభుత్వ పాలనను నేటి కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలు భేరీజువేసు కోవాలి.

కొమరోలు నిర్వహించిన మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 21.**

గత ప్రభుత్వ అరాచక, అవినీతి, నియంత పాలన మంచి ప్రజలకు విముక్తి కలిగించి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి ,ఆశీర్వదించాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే పేరుతో ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కొమరోలు లోని గ్రామ సచివాలయాల ప్రాంగణంలో శనివారం ఏర్పాటుచేసిన ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదిక కార్యక్రమానికి కొమరోలు ఎంపీడీవో డి నరసయ్య అధ్యక్షత వహించగా, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు సర్పంచ్ దండు శశికళ, తాసిల్దార్ భాగ్యలక్ష్మి ,ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం ,హౌసింగ్ డి ఖదీర్ భాష ,ఏపిఎం పాండురంగ ప్రసాద్ ఏపీఓ మహాలక్ష్మి దేవి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు పట్టణ టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుకబడిపోయిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, రాష్ట్ర పాలనను గాలికి వదిలివేసారని, అంతేగాక అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి ,అక్రమ, దౌర్జన్యం, అరాచక పాలనతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. అరాచక పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందించేందుకు నడుం బిగించారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇది మంచి ప్రభుత్వం అంటూ ఆశీర్వదిస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజలకు సొంత ఇంటి కల సహకారం చేసేందుకు గత ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇస్తామని వాగ్దానం చేసి ఆ తరువాత నామమాత్రంగా ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి కేవలం 1,80,000 రూపాయలు మాత్రమే అందించి పేదలను మోసం చేశారని ఆయన విమర్శించారు. అయితే నేటి ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నదని ఆయన చెప్పారు. ఒకటో తేదీ నాటికి ఉద్యోగస్తుల జీతాలు అందించడంతోపాటు, సామాజిక పెన్షన్లను కూడా ఒకటో తేదీ నాటికి ఇంటింటికి అందించి పేదలను ఆదుకుంటున్నదని ఆయన తెలిపారు. రాజకీయ అనుభవం కలిగి నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు మళ్ళీ మనకు ముఖ్యమంత్రిగా రావడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆయన పేర్కొన్నారు. కొమరోలు తన స్వగ్రామం అని అందువల్ల కొమరోలు గ్రామపంచాయతీ అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేస్తానని ,గతంలో తాను శాసనసభ్యునిగా ఉన్న కాలంలో కొమరోలు కు షాదీ ఖానా ,మినీ స్టేడియం, బీసీ భవనం, కాపు భవనం తదితర వాటిని మంజూరు చేయించి శంకుస్థాపనలు కూడ చేశామని అయితే దాదాపు 80% నిర్మాణాలు పూర్తి అయిన సదరుభవనాలన్నింటినీ వైసీపీ ప్రభుత్వం నిలుపుదల చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆయన విమర్శించారు .కొమరోలు గ్రామపంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడంతోపాటు కొమరోలు మండల అభివృద్ధికి తాను కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ముందు ఉంటానని ఎలాంటి చిన్న సమస్య ఏర్పడినా తమ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పవిత్రమైన లడ్డు ను ఆవు నెయ్యి తోచేయవలసి ఉండగా జంతు అవశేషాలతో లడ్డును తయారు చేస్తూ భక్తుల మనోభావాలను గత ప్రభుత్వం దెబ్బతీసిందని అశోక్ రెడ్డి ఆరోపించారు . చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేశారని, రైతులను మోసం చేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తూ సంతకం చేశారన్నారు. విజయవాడలో సంభవించిన తుఫాను, వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రజలందరికీ తానున్నానంటూ పది రోజులపాటు విజయవాడలోనే ఉండి వరద బాధితులను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు అభినందిస్తున్నారన్నారు. జనసేన కొమరోలు మండల శాఖ అధ్యక్షులు గజ్జలకొండ నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం సామాజిక పెన్షన్లను 2000 రూపాయల నుంచి 3000 రూపాయలకు పెంచేందుకు సంవత్సరం కాలం పట్టిందని, అయితే కూటమి ప్రభుత్వం 3000 నుంచి ఒకే పర్యాయం 4వేలకు పెంచి తొలి నెలలోనే బకాయిలతో కలిపి పెన్షన్లు అందించారని, పంచాయతీల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంకిత భావంతో కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు ,దీనితో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే ఇది మంచి ప్రభుత్వమని కితాబు ఇస్తున్నారని తెలిపారు. అంతకుముందు కొమరోలు సర్పంచ్ దండు శశికళ మాట్లాడుతూ కొమరోలు పట్టణంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో బాలికలు అర్ధాంతరంగా చదువులు ఆపేస్తున్నారని, కొమరోలులో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కొమరోలుకు మరో ఓవర్ హెడ్ ట్యాంకు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు .ఆ కార్యక్రమంలో నల్లగుంట్ల, తాటిచెర్ల ఎంపిటిసిలు సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి ,కామూరి శ్రీనివాసరెడ్డి టీడీపీ నేతలు చలి చీమల శ్రీనివాస చౌదరి, వి కృష్ణమోహన్ రెడ్డి ,కొమరోలు వార్డు మెంబర్ సుభాని ,అంబారపు సుబ్రహ్మణ్యం , అంబవరపు దామోదర్ రెడ్డి తో పాటు పలు శాఖల అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీల నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం తెస్తున్న వ్యక్తి అరెస్టు!

మద్యంతో బాటు ద్విచక్రవాహనం స్వాధీనం




**పలమనేరు సెప్టెంబరు 21,(పెన్ పవర్)**

అక్రమంగా కర్ణాటక మద్యం తెస్తున్న వ్యక్తిని అరెస్టుచేసి, మద్యంతో బాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు పెద్దపంజాని ఎస్సై సహదేవి తెలిపారు. శనివారం మండలంలోని ముత్తుకూరు గ్రామం వద్ద పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా గల్లావారిపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ కుమారుడు జగపతి ద్విచక్ర వాహనంలో 96 ఒరిజినల్ ఛాయిస్ మద్యం ఉండడంతో అదుపులోకి తీసుకొని మద్యం సీజ్ చేసి నిందితుడు జగపతిని అరెస్ట్ చేసినట్లు ఆమె తెలిపారు.

## సీఐ భీమా నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి ఏఎంసి యారావ శ్రీనివాసులు






**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 21**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐ కార్యాలయం వద్ద శనివారం సీఐ భీమా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారావ శ్రీనివాసులు. అనంతరం సీఐ భీమా నాయక్ కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీర్జాన్, ఇర్రి కోటిరెడ్డి, ఆర్ఆర్ రఫీ, రసూల్ (కావేరి)పిడుగు శీను, వాయునేని రాఘవులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని పామూరు వైద్యాధికారి ముప్పరాజు ప్రవీణ**



**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 21**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని పామూరు ప్రభుత్వ వైద్యాధికారి ముప్పరాజు ప్రవీణ సూచించారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఆరోగ్యం కాపాడుకోడానికి కాచి వడపోసిన నీటిని తీసుకోవడం మంచిదని సూచించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేయాలన్నారు. ప్రభుత్వ వైద్యశాల లో సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్త అవసరమన్నారు.

## టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 21:**

టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు శనివారం కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కందుకూరు ఏరియా హాస్పిటల్ కి చెందిన బ్లడ్ సెంటర్ వారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణదానం అని తెలియజేశారు. రక్తం మనకి లేదా మన బంధువులకి అవసరం వచ్చినప్పుడు మాత్రమే దాని యొక్క విలువ తెలుస్తుందని, విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా రక్తదానం మీద అవగాహన పెంపొందించుకొని ఎక్కువమంది రక్త దానం ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని తెలియజేశారు. ఏరియా ఆసుపత్రి పాథాలజిస్ట్, డాక్టర్ మొహమ్మద్ షజావుద్దీన్ రక్తదానం మీద అవగాహన కల్పించారు. అనేకమందికి రక్తదానం మీద అపోహలు ఉన్నాయని, కానీ రక్తదానం చేయడం వల్ల మన శరీరానికి కొత్త రక్తం పునరుత్పత్తి అవుతుందనీ, ఉత్సాహంగా ఉంటామని విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు, కే. నరేష్ రాజా,



ఎస్.కె షహనాజ్ బేగం, రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఐ. అనూష, విద్యార్థినీ విద్యార్థులని ఉత్సాహపరిచి 42 మంది రక్తం ఇచ్చే విధంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ టెక్నీషియన్ ఎస్. రామారావు, స్టాఫ్ నర్స్ శ్రీలత, సహాయకులు సుకుమార్, శివాజీ పాల్గొన్నారు.

## విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలి - సీఐ వెంకటేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 21**

విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని కందుకూరు సిఐ వెంకటేశ్వరరావు అన్నారు. విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐకే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే దశ నుంచి విలువలతో కూడిన విద్యను అలవర్చుకోవాలని ఆయన అన్నారు. సమాజంలో మహిళలపై చిన్నారులపై జరుగుతున్న నేరాలను గూర్చి వారికి వివరించారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు నేర్చుకోవాలని,బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తద్వారా తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకొని రావాలని అన్నారు. అదేవిధంగా వాట్సాప్ లో ఫేస్బుక్లో పరిచయాలను నమ్మవద్దని నమ్మి మోసపోవద్దని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు పెద్దలు చెప్పిన విధంగా నడుచుకుని విద్యార్థులు తమ భవిష్యత్తుకి బంగారు బాట వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా ప్రిన్సిపల్ స్వాతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 21**

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో శనివారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని వ్యర్థాలను మున్సిపల్, ఆసుపత్రి పారిశుద్ధ్య సిబ్బందితో తొలగించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం అనేది ఒక గొప్ప కార్యక్రమం అని, ఈకార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య పరంగా చెత్తరహిత గ్రామాలుగా, పట్టణాలుగా తీర్చిదిద్దుకునే అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాజ్. డిసిహెచ్ ఇన్చార్జ్ డా. వేణుగోపాల్ రెడ్డి, సూపరింటెండెంట్ డా. అబ్దుల్ కలాం, డా. వెంకటసుబ్బయ్య, సానిటరీ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ హెల్త్ అసిస్టెంట్ చెన్నకేశవులు, సచివాలయ శానిటరీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చంద్రబాబు పాలన

**ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**చెన్నూరు లో రెండవ రోజు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే**

**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 21**

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలం చెన్నూరు మేజర్ పంచాయతీలో శనివారం రెండవ రోజు "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన 100 రోజుల పాలన వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందన్నారు. 100 రోజులు ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000, వికలాంగుల పెన్షన్ 6000 చేయడం జరిగిందన్నారు. లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. మండలంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. రైతుల కష్టాలు తెలిసిన రైతు బిడ్డను అని, అందుకే డిఆర్ ఛానెల్, డిఎం ఛానెల్ ద్వారా పొలాలకు సాగు నీరు అందిస్తానన్నారు. దగదర్తి - బుచ్చి రోడ్డును త్వరగా పూర్తి చేయిస్తానన్నారు. చెరువుల ఆక్రమణలను తొలగిస్తామని, అన్యాక్రాంతం



కాకుండా చూస్తానన్నారు. దామవరం ఎయిర్ పోర్టు కట్టడం కోసం, భూసేకరణ నిమిత్తం 100 రోజుల్లోనే రూ.96 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. దగదర్తి లో త్వరలో అన్న క్యాంటిన్ రాబోతుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని ఈ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, జలదంకి శ్రీహరి నాయుడు, చెన్నూరు సర్పంచ్ నాయక్, పాపన మల్లికార్జున రెడ్డి, జనసేన నాయకులు వెంకట్ యాదవ్, అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## తేదేపా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోయపాటి మృతి బాధాకరం



**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 21**

పీసీపల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు బోయపాటి సుబ్బారావు గుండెపోటుతో శనివారం ఉదయం 10 మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు మారెళ్ల లోని ఆయన స్వగృహంలో ఉన్న సుబ్బారావు పార్థివదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సుబ్బారావు గుండెపోటుతో మరణించడం బాధాకరమని కోటపాటి జనార్ధన్ రావు అన్నారు. బోయపాటి సుబ్బారావు మరణ వార్త మనసును కలిసివేసిందన్నారు. ఇలాంటి సమయంలో ఆ భగవంతుడు ఆ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను అన్నారు.

## వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టిన తిరువీధి



**కావలి, పెన్ పవర్ సెప్టెంబర్ 21**

కావలి పట్టణంలోని 20వ వార్డులో ఆర్యవైశ్య నాయకులు తిరువిధి ప్రసాద్ ఆధ్వర్యంలో సైడు కాలువ పూడిక తీత పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల వైకాపా పాలనలో 20వ వార్డులో సైడ్ కాలువ పూడిక తీత పనులు చేపట్టలేదని తెలిపారు. కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి చొరవతో మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డులో దగ్గరుండి సైడ్ కాలువలు శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కావలి పట్టణ అభివృద్ధి కోసం కృషిచేసిన శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెంచలయ్య, పాలడుగు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎన్.సి.సి. క్యాడేట్స్



**కావలి పెన్ పవర్ సెప్టెంబర్ 21**

కావలి పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో శనివారం 10(ఏ) నావెల్ యూనిట్ ఎన్.సి.సి క్యాడేట్స్ పాఠశాల ప్రాంగణం లో ఇరవై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ 10(ఏ) నావెల్ యూనిట్ నెల్లూరు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదం గవే ఆదేశాలు మేరకు వార్షిక సంయోజన లో భాగంగా ఈరోజు మొక్కల్ని నాటామని చెప్పారు. మానవాళి భూమి మీద జీవనం కొనసాగించాలి అంటే చెట్లు ఎంతో ముఖ్యమని అన్నారు. కావున అందరం కలసి మొక్కల్ని పెంచాలి. అని మొక్కలు నాటడంతో మన పని పూర్తి కాదు అని వాటిని సంరక్షించి పెరిగి పెద్దది అయ్యే బాధ్యతను కూడా తీసుకోవాలి అని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు హయ్యూల్ హయ్యూమ్ మాట్లాడుతూ ఓజోన్ పొర ఉండాలి అంటే చెట్లు ప్రధానము అని చెప్పారు. ఈ కార్యక్రమం లో జీవశాస్త్ర అధ్యాపకులు అంజాద్ అలీ,ఎన్.సి.సి. క్యాడెట్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి ప్రారంభం

### ఎంపీడీఓ అబ్దుల్ రహీం




**పలమనేరు సెప్టెంబర్ 21,(పెన్ పవర్):**

ఆంధ్రప్రదేశ్ నందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి పనులు ప్రారంభించి ప్రజల చేత మెప్పు పొందిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానికే చెల్లిందని ఎంపీడీవో అబ్దుల్ రహీం వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100రోజులు పూర్తి అయిన సందర్భముగా మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దపంజాణి సచివాలయం నందు శనివారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కూటమి అధికారంలోకి రాగానే ప్రజల మొహంలో చిరునవ్వు చూడడానికి ఒకటవ తేదీన పెన్షన్ అందించారని తెలిపారు. మాజీ ఎంపీటీసీ ముబారక్ తాజ్ మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి రాగానే చెప్పిన విధంగా 1000 పెన్షన్ పెంచి ఒకటవ తేదీన ప్రతి లబ్ధిదారులకు అందించారన్నారు. అలాగే పేదవారి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం పెట్టిన ఘనత కూటమికే దక్కిందని, అలాగే వరదలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు సకాలంలో సేవలు అందించి ప్రజల మన్ననలు పొందిన ఘనత ఈకూటమి ప్రభుత్వానిదేనన్నారు. అలాగే ఒకటవ తేదీ కల్లా ప్రభుత్వ ఉద్యోగులులకు జీతాలు ఇస్తూ వారి చేత కూడా శభాష్ అనిపించుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. కూటమి అధికారంలో ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారని ఈ సంతోషం ఇలాగే కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పంచాయితీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం,మాజీ జెడ్పిటిసి సభ్యులు చెంగారెడ్డి,సర్పంచ్ అఖిల జాఫర్, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### పాఠశాలలో లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఆదేశాలు -విద్యార్థినులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలి







**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 21**

గుడ్లూరు మండలం మొగుళ్ళూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. విద్యాలయం ప్రాంగణంలో వంటగది, ఇతర రూములను, పారిశుధ్యాన్ని పరిశీలించారు. క్లాసురూములకు వెళ్లి సౌకర్యాలు, విద్యాబోధన ఎలా ఉన్నాయో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో 200 మందికి పైగా విద్యార్థినులు ఉంటున్నారని, ఈ ఏడాది కొత్తగా జూనియర్ కాలేజీ తరగతులు ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ అమృత జ్యోత్స్న ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాలు సూచి శుభ్రతతో ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థినులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలన్నారు. అలాగే విద్యాలయం ప్రహరీ ఎత్తు పెంచి, గ్రిల్స్ ఏర్పాటు చేయడంతో పాటు బయట వైపు లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బయట జంగిల్ క్లియరెన్స్ చేయాలని సూచించారు. అవసరమైతే పంచాయతీ నుంచి నిధులు తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, స్థానిక మొగుళ్లూరు నాయకులు, చిత్తారు మల్లికార్జున, ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు, సీఐ మంగారవు, ఎస్సై వెంకటరావు, పాఠశాల ఉపాధ్యాయులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచిచేసే తెలుగుదేశం ప్రభుత్వం

### నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు





**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 21**

ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలుచేసి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేసే దిశగా ప్రణాళికను రూపొందిస్తు,అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే ఇదిమంచి చేసే మన ప్రభుత్వంగా ప్రజల మన్ననను తెలుగుదేశం నీరాజనం అందుకుందని టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు.శనివారం పట్టణంలో నిర్వహించిన మా మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి పంచాయితి కార్యదర్శి ఈదుల రాజశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతు తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తిచేసుకుందని,వందరోజుల్లో రాష్ట్రంలో అనేక పథకాల అమలుతొ ప్రజలనుండి ఆశీర్వాదాలు పొంది ఇది మనమంచి ప్రభుత్వం అంటు ప్రశంసలు అందుకుందని అన్నారు.ఎన్నికల సమయంలో మన నాయకుడు ఇచ్చిన హామీలను విస్మరించక,16,437 డియసి ఫోస్టులపై తొలి సంతకం చేసారని,వృద్ధులకు 4 వేలు,వికలాంగులకు 6 వేలు పెన్షన్లను పెంచి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అధికారం చేపట్టిన వందరోజుల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరించారు.యర్రగొండపాలెం నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికోసం 15 కోట్లతో ప్రణాళిక రూపొందించామని,పట్టణంలోని యస్సి బాలుర హాస్టల్ నిర్మాణానికి మూడు కోట్ల రుపాయల నిధుల మంజూరుకు ప్రతిపాధనలు వచ్చాయని,దోర్నాల మండలంలోని డిగ్రి కళాశాల, యర్రగొండపాలెం డిగ్రికళాశాల అభివృద్ధికి సిద్దంగా ఉన్నామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఠంచనుగా ప్రతినెల ఒకటవ తేదిన జీతాలు ఇస్తున్నామని తెలిపారు.ఆకలిపేగుల అంతంకోసం,పేదవాడి కడుపు నింపడం కోసం రాష్ట్ర వ్యాపితంగా 175 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీపావళి పండగ సందర్భంగా మహీళామా తల్లులకు ఇచ్చిన హామీమేరకు మూడు ఉచిత గ్యాసు సీలిండర్లను ముఖ్యమంత్రి చంద్రన్న ఇవ్వబోతున్నారని,ఉచిత బస్సుప్రయాణ సౌకర్యాన్నికూడా కల్పించబోతున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో రెండు సార్లు మంత్రి పదవి చేపట్టి ప్రజలను మోసం చేసిన తీరుగా, తాను వ్యవహరించనని,యర్రగొండపాలెం అభివృద్ధి కోసం శ్రమిస్తానని అన్నారు.ఉద్యోగస్తులు ప్రజల సమస్యలు తెలుసుకుని,పరిష్కారం చేసే దిశగా ప్రయత్నించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జీ ఎనుముల నాగేశ్వరరావు,జనసేన నాయకులు ఆకుల రమేష్ , టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చెకూరి సుబ్బయ్య,నాయకులు వేగినాటి శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి,చిట్యాల వేంగళరెడ్డి,కామేపల్లి వెంకటేశ్వర్లు, మంత్రునాయక్ ,కాకర్లకోటయ్య, ఒంగోలు ఆదిరెడ్డి, షేక్ రఫి ,ముత్తలూరి మల్లికార్జునచారి, తదితరులు పాల్గోన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు , కనిగిరి ఏఎంసి యారావ శ్రీనివాసులు





**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 21**

ఇది మంచి ప్రభుత్వం సంక్షోభంలోనూ సంక్షేమం అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగి మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు అన్నారు. పట్టణములోని దేవాలయం వీధి వద్ద శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు, మరియు యారవా శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటపాటి జనార్ధన్ రావు , యారావా శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు ప్రధానంగా మూడు వేల రూపాయల పింఛను 4000 రూపాయలు పెంచి ఒకటో తేదీని ఇంటింటికి ఇవ్వడం జరుగుతుందన్నారు ఇదేవిధంగా ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కోసం తొలి సంతకం చేసినట్లు గుర్తు చేశారు ఇటీవల విజయవాడలోని వరదల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వరదనీటిలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం అభినందనీయమన్నారు వందరోజుల కాలంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అంటించడంతోపాటు వందరోజుల పాలన పై ప్రచురించిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో బ్రహ్మనందరెడ్డి, అమీర్జాన్, పట్టణ అధ్యక్షుడు ఎస్.కె కాజా రహమతుల్లా, ఇర్రి కోటిరెడ్డి, పూవ్వాడి వెంకటేశ్వర్లు, ఆర్ఆర్ రఫీ, పిడుగు శీను, రసూల్ (కావేరి), ఖాదర భాష, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పెసర్లంక గ్రామంలోఈరే మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దుస్తులు, నిత్యవసర సరుకులు పంపిణీ

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 21**

ఇటీవల కురిసిన వర్షాలు,వరదల కారణంగా నష్టపోయిన ప్రజలను భట్టిప్రోలు మండలంలోని పెసర్లంక గ్రామంలో 150 కుటుంబాలకు. దుస్తులు,నిత్యవసర సరుకులు ఈరే మినిస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ కె.సుధీర్ కుమార్ శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కొల్లూరు మండల పరిధిలోని తిప్పలకట్ట గ్రామంలో 450 కుటుంబాలకు దుస్తులు,నిత్యవసర సరుకులను, అదేవిధంగా పెదలంక గ్రామంలో 250 కుటుంబాలకు అందజేశామన్నారు. లంక గ్రామాల్లో ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలు. ఇంకా కొన్ని గ్రామాల్లో వరద బాధితులు సహాయం చేయాలనుకున్నామన్నారు.పేద ప్రజల సేవ చేయటంలో ఈరే మినిస్ట్రీస్ ముందంజలో ఉంటుందన్నారు. వర్ధమంపు గురైన లంక గ్రామాల్లో మరి కొన్ని కుటుంబాలకు దుస్తులను, సరుకులు పంపిణీ చేస్తామన్నారు. అంతేకాకుండా తెనాలి , రేపల్లె డివిజన్ పరిధిలోని కొన్ని గ్రామాల్లో మా తల్లి జ్ఞాపకార్థం ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.ప్రకాష్,



ఈరే మినిస్ట్రీస్ బృందం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు భోజనం ప్యాకెట్లు వితరణ



**కావలి పెన్ పవర్ సెప్టెంబర్ 21**

నెల్లూరు వాస్తవ్యులు కీ.శే ఎస్ సి కె మూర్తి జ్ఞాపకార్థంగా వారి పెద్ద కుమార్తె బెంగుళూరు వాస్తవ్యులు భీమరాజు అన్నపూర్ణ మరియు వారి కుటుంబ సభ్యులు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజనులకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క ద్వారా గిరిజనులకు ఆకలి తీర్చిన దాతలు శ్రీమతి భీమరాజు అన్నపూర్ణ కి మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.అలాగే కీ శే ఎస్ సి కె మూర్తి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని అన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్న జోగి రాజా పై కఠిన చర్యలు తీసుకోవాలి

### టీడీపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 21**


జోగి రాజా అబద్ధాలు, అసత్య ప్రచారాలపై బగ్గుమన్న టీడీపీ నాయకులు టిడిపి పార్టీ తరఫున పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన టీడీపీ నాయకులు నిత్యం సోషల్ మీడియాలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని, కూటమి నేతలను ఇష్ట రాజ్యాంగ బూతులు తిడుతూ అభిమానులు రెచ్చగొడుతున్నాడు గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న నరేంద్ర వర్మపై బూతులతో రెచ్చిపోవటంతో పాటు, దాడులు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న మేము సమన్వయం పాటిస్తుంటే...దాన్ని చేతకానికి తనంగా తీసుకొని రోజు అసత్య ఆరోపణలు చేస్తున్నారు. పట్టణ సీఐ జోగి రాజా పై కఠిన చర్యలు తీసుకునే వరకు మేం పోరాటం చేస్తాం. జోగి రాజా కాస్కో ఇక చూస్తూ ఊరుకునేది లేదు. టీడీపీ పార్టీ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని జోగి రాజా నిన్ను ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టేది లేదు. నిన్ను కాలర్ పట్టుకుని కొట్టే రోజు దగ్గర్లోనే ఉంది.. ఇంకా నీ విమర్శలకి నీ బూతులకు... మీ సోషల్ మీడియా పైత్యానికి కాలం చెల్లింది. పోలీసులు జోగి రాజా పై రౌడీ షీట్ ఓపెన్ చేసి బాపట్ల పట్టణం నుంచి బహిష్కరించాలి. పోలీసులు కఠిన చర్యలు తీసుకునే వరకు టిడిపి పార్టీ పోరాటం కొనసాగిస్తుంది.

## వరద బాధితులకోసం పలమనేరు పరిరక్షణ సమితి,ఏపీఎన్జీవోల మరో విడత సాయం

**పలమనేరు సెప్టెంబరు 21,(పెన్ పవర్):**

విజయవాడ వరద బాధితుల కోసం పలమనేరు పరిరక్షణ సమితి మరియు ఏపీఎన్జీజీఓస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండవ విడతగా మరో పదివేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి జమచేశారు. కాగా మొదటి విడతగా ఈనెల 6వ తేదీన 1లక్ష16వేల16రూపాయల మొత్తాన్ని అందజేశారు.ఈ మేరకు ఇప్పటి వరకు 1లక్ష 11వేల 616రూపాయల మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా పంపినట్లు పరిరక్షణ సమితి అధ్యక్షులు సుబ్రమణ్యం పిళ్ళై మరియు ఏపీఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు,పి.పి.ఎస్ కార్యదర్శి నరసింహులు, కోశాధికారి సన్నీరాజు పేర్కొన్నారు. ఈసందర్భంగా బాధితులకు అండగా ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై సభ్యులు పూర్తి సంతృప్తి వ్యక్తంచేశారు.



# క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలి

**క్రీడలు ఆత్మస్థైర్యం నింపుతాయి**
**ఒకరినొకరు మధ్య స్నేహాభావంపెంచుతాయి**
**గెలుపు ,ఓటములు సమానంగా తీసుకోవాలి**
**విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి**
**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 21**

క్రీడాకారులకు క్రీడాస్ఫూర్తి అవసరమని క్రీడామైదానంలో ఆ స్ఫూర్తితో క్రీడలను ఆడి స్నేహాభావాన్ని పెంపొందించుకోవాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల ఆశోక్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రాంగణంలో ప్రభుత్వ పాఠశాలల గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణంలో రిబ్బన్ కట్ చేసి కబడ్డీ, షటిల్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, నేటి పోటీ ప్రపంచంలో క్రీడలు ఎంతో అవసరమన్నారు . ప్రతి క్రీడాకారునికి క్రీడా స్ఫూర్తిఅవసరమన్నారు ఒకరినొకరు మధ్య క్రీడలు స్నేహాభావం పెంచుతాయనిపేర్కొన్నారు ప్రభుత్వం క్రేడలను ప్రోత్సహిస్తుందని తెలిపారు గిద్దలూరు గతంలో క్రీడలకు ప్రసిద్ధి యని ఎందరో క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చారని ఫుట్బాల్, టెన్నీస్,హాకీ క్రీడా కారులున్నారని కాకుండా ఇక్కడ ఎన్నో టోర్నమెంట్స్ జారిగేవని జాతీయస్థాయిలో టెన్నీస్ పోటీలు జరిగాయని నాటి వారి స్ఫూర్తి తో క్రీడాలను ఆడాలన్నారు క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుడ్యానికి, మంచి ఆరోగ్యానికి ఉపయోగపడతాయన్నారు. క్రీడలు కేవలం గెలుపు కోసమే కాకుండా, కలిసి కట్టుగా ఐకమత్యంగా పని చేయాలనే స్ఫూర్తి నింపుతాయని ప్రతీ విద్యార్థి క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని, క్రీడల్లో పాల్గోనే ప్రతీ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఎన్డీయే ప్రభుత్వం యువతీ యువకులు క్రీడల్లో రాణించేంచుకు అన్నీ విధాలుగా సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పందీటి రజిని బాబు, పట్టణ కౌన్సిలర్లు లోక్కు రమేష్, దేమా శ్రీరాములు, బిల్లా రమేష్, మాజీ కౌన్సిలర్ మండ్ల శ్రీను, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సయ్యద్ రసూల్, అహమ్మద్ బాషా, ఆదాం, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులురాలు అనురాధ, మండల ఎంఈఓలు జింకా వెంకటేశ్వర్లు, కావడి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐ



**పెన్ పవర్ ,కంభం సెప్టెంబర్ 21**

కంభం సిఐ గా బాధ్యతలు స్వీకరించిన కె మల్లికార్జున ను కంభం ఎస్ ఐ బి. నరసింహారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గౌరవంగా మొక్కను సిఐ కె. మల్లికార్జున్ కు అందజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక



**భట్టిప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 21**

స్థానిక టీ ఎం రావు హై స్కూల్ బట్టిప్రోలులో మండల విద్యాశాఖ అధికారి ఎన్ దేవరాజ్ అధ్యక్షతన మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల పిడి లు పీఈటీలు పాల్గొన్నారు మండల కో ఆర్డినేటర్ చేబ్రోలు శ్రీనివాసరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదువుచున్న అండర్ 17ఽ14 బాలికలకు సోమవారం, మంగళవారం బాలులకు కబడ్డీ ,కోకో, వాలీబాల్ ,షటిల్ బ్యాట్మెంటన్ మరియు వ్యక్తిగత క్రీడారంగంలో పోటీలు జరుగుతాయని తెలియజేశారు అండర్ 14 అండర్ 17 వేదిక టీ యం రావు హైస్కూల్ లో బాలికలకు సోమవారం,బాలురకు మంగళవారం జరుగ న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పి మల్లికార్జునరావు, హెడ్మాస్టర్ రామకోటేశ్వరరావు, అనిల్ హక్, లక్ష్మీప్రసాద్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.బాపట్ల జిల్లా ఎస్జీఎఫ్ఏ వారి ఆదేశం మండల స్థాయి లో ఎంపిక పోటీలు జరుగుచున్నాయని తెలియజేశారు.

## మాలకొండ ఆదాయం రూ. 8,56,839



**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 21**

అయ్యవారిపల్లి పంచాయతీ లోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ. 8,56,839 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేవి శ్రీనివాసరావు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్ నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పొదిలిలో ఘనంగా పోషణ మాసోత్సవాలు





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 21**

పొదిలిలో ఘనంగా మాసోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 1వ తేదీ నుండి 30 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పొదిలి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిని సుధా మారుతి చెప్పారు కాగా మాసోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం నాడు పట్టణంలోని పొది లమ్మ నగర్ లో పోషణ మాస ఉత్సవ కార్యక్రమాలు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలకు పౌష్టికాహారం పట్ల ఆవశ్యకత గురించి అర్థమయ్యే రీతిలో వివరించారు కాగా పొదిలి ఆర్టీసీ డిపోకు చెందిన ఉద్యోగి ఎంకే ఖాదర్ భాష తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని తూర్పు పాలెం రెండవ అంగన్వాడీ కేంద్రానికి 30 పలకలు, రబ్బర్లు, పెన్సిళ్లు, ఎరాజర్లు తదితరవాటిని అందజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుధా మారుతి, అంగన్వాడి సూపర్వైజర్లు సావిత్రి, సుభాషిని, అంగన్వాడీ కార్యకర్తల సంఘం నాయకురాలు శోభారాణి, అంగన్వాడి టీచర్లు పుణ్యవతి, ఫాతిమా, నీరజ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ మెటీరియల్స్‌ను పంపిణి -డాక్టర్ పిచ్చయ్య

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 21**

పట్టుదలతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చుని యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. గిద్దలూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను ఖర్చు చేస్తు పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. దీంట్లో భాగంగానే గిద్దలూరు నియోజకవర్గంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాల–గిద్దలూరు, మండల ప్రాథమికోన్నత పాఠశాల– అంబవరము , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలురు)– బేస్తవారిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలికలు)– బేస్తవారిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల– ముండ్లపాడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల– కృష్ణంశెట్టి పల్లె, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల–అనుముల వీడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల– యడవల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొదిలికొండ పల్లెలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష వ్రాయుటకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను శనివారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా దాత పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. వివిధ రకాల పోటీ పరీక్షలు వ్రాసి



తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. మెటీరియల్స్ ను తన సొంత నిధులతో చెల్లిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి నారాయణ, గంటా ప్రసాద్, శివకుమార్, పోలయ్య వెంకటేశ్వర రెడ్డి, విల్సన్, రబియ, హుస్సేన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేసిన డాక్టర్ మొర్రి.పిచ్చయ్యను అభినందించారు. పాఠశాల విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడే హిందీ దినోత్సవం విజయవంతం చేయండి

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర 21**



కంభం పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్నీ పాఠశాల ల్లో హిందీ ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులతో పాటు హిందీ అభిమానులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారులు , రాష్ట్ర , జిల్లా హిందీ టీచర్స్ యూనియన్ సంఘ బాధ్యులు హాజరవుతున్నారని తెలిపారు.

## ఆర్టీసీలో కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

**ఆర్టీసీ పరిరక్షణ సమితి ఏర్పాటు**



**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 21**

ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో కార్మికులు గత పది రోజులుగా డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు బస్టాండ్ పరిధిలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు ఆపనీయకుండా అడ్డుకుంటున్నారు. హైదరాబాద్ నుండి నెల్లూరు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు కావలి బస్టాండ్ వద్ద ఆపి నెల్లూరు ప్రయాణికులను ఎక్కించుకోవడంతో ఆర్టీసీ ఆదాయానికి తీవ్రంగా గండి పడుతున్న దృష్ట్యా రీజియన్ మేనేజర్ సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. కావలి డిపో సూపర్వైజర్లు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ఆర్టీసీ పరిరక్షణ సమితి ఏర్పాటు చేశామని, ప్రైవేట్ వాహనాలను బస్టాండ్ కు 200 మీటర్ల దూరంలో ఆపుతున్నామని అయన పేర్కొన్నారు. ప్రతిరోజూ ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆధ్వర్యంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం రామకృష్ణ, బస్టాండ్ మేనేజర్ యం రమేష్ బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్ , వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు రఘునాథరెడ్డి, వెంకటేశ్వర్లు, చెంచురామయ్య, కేవీ రమణయ్య, నారపరెడ్డి తదితరులు తమ సంఘ సభ్యులతో కలసి పాల్గొంటున్నారు.

# ట్రాక్టర్ డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చిన ఎస్సై కోటయ్య





**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 21**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించు క్రమంలో వెంగళాయపల్లి గ్రామం వద్ద కట్టెల లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్లకు ఎస్సై కోటయ్య శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్లు ప్రతి ఒక్కరు తమ వాహనాలకు ముందు వెనుక రేడియం స్టిక్కర్లను అమర్చుకోవాలి తెలిపారు. లైటింగ్ సిస్టం కరెక్ట్ గా ఉండేలాగా చూసుకోవాలని, డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడుతూ నడపడం నేరం అని, ముందు వచ్చే వాహనాలను గమనిస్తూ నడపాలన్నారు. కట్టెలతో లోడ్ తో వెళుతున్న ట్రాక్టర్ల వలన ప్రమాదాలు సంభవించకుండా వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు . సందర్భంగా మండలంలోని ట్రాక్టర్ ఓనర్లు మరియు డ్రైవర్లు అందరూ కూడా మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ ను పాటిస్తూ సరైన పత్రాలతో డ్రైవర్ తప్పక లైసెన్స్ కలిగి ఉండాలని చెప్పారు.

# పొదిలిలో మంచి ప్రభుత్వం కార్యక్రమం










**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 21**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పాలన వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల తెలుగుదేశం నాయకులు శనివారం నాడు మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పాలనలో సాధించిన విజయాలను వివరించారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర అభివృద్ధి చెర వేగంగా సాగుతుందని వారు ప్రజలకు తెలియజేశారు చంద్రబాబు పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి అన్ని విధాల సాధ్యపడుతుందని తెలుగుదేశం నాయకులు ప్రజలకు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష , మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా కుద్దూస్, ముని శ్రీనివాసులు, వీరిశెట్టి సురేష్, డాక్టర్ స్వర్ణ గీత, సోమిశెట్టి శ్రీదేవి, షేక్ మెహ రున్ని సా, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఇన్ టైంలో స్కూల్ కి హాజరవ్వాలి ఎంఈఓ బండి గోవిందయ్య





**కావలి పెన్ పవర్ సెప్టెంబర్ 21**

కావలి పట్టణం లోని ఇంద్రానగర్ లో ఉన్న మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ను శనివారం ఎంఈఓ బండి గోవిందయ్య 1, తనిఖీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ బండి గోవిందయ్య 1, పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల తోటి సమావేశం ఏర్పాటు చేశారు విద్యార్థులకు విద్యను బోధించే విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు ఆరు ఏడు ఎనిమిది తరగతుల విద్యార్థులకు సబ్జెక్టు విషయంలో పర్ఫెక్ట్ గా బోధన చేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధ్యాహ్న భోజనం క్వాలిటీగా పెట్టించాలని పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు అలాగే ఉపాధ్యాయులు ఇన్ టైంలో స్కూల్ కి హాజరవ్వాలని అవుట్ టైం తరువాతే బడి వదలాలని సూచించారు.

# ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం






**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 21**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామ సచివాలయంలో అధికారులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. అనంతరం తానే స్వయంగా ప్రతి ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ లను అంటించి కరపత్రాలను పంపిణీ చేసి ఈ వందరోజుల ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ 2024 జూన్ 12న శ్రీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100రోజులైంది. రాష్ట్ర ఖజానాను జగన్ రెడ్డి దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశారు. మొదటి వందరోజుల్లో జగన్ ప్రభుత్వం రూ.250 పెన్షన్ పెంచడం తప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదు. మళ్లీ జగనే వచ్చి ఉంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు. పింఛన్ రూ. 3 వేలకే పరిమితమై ఉండేది. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారు. 100 రోజుల్లో సాధించిన ప్రముఖ విజయాలను వివరించారు. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ. 4 వేలు ఇవ్వడం జరిగింది. బకాయిలు రూ.3వేలు కూడా కలిపి రూ. 7వేలు పెన్షన్ ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారు. తొమ్మిది డీఎస్సీల ద్వారా 1996 నుండి నేటి వరకు చంద్రబాబు ప్రభుత్వాలు 2,32,179 మంది ఉపాధ్యాయ నియామకాలు చేశాయి. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారు. పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 100పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారు. విజయవాడ వరద బాధితులకు ప్రస్తుత ప్రభుత్వం ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, 2 కేజీల బంగాళదుంపలు 2 కేజీల కందిపప్పు, 1 కేజీ చక్కెర, 1 లీటర్ పామాయిల్, బిస్కెట్లు అందించింది. ఆదివాసి ప్రాంతాలలో జగన్ ప్రభుత్వం గోదావరి వరద బాధితులకు 5 కేజీల బియ్యం, 50 గ్రాముల కందిపప్పు, 4 టమోటాలు, 4 బంగాళాదుంపలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంది. హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను రూ. 5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమరావతికి రూ.15వేల కోట్లు మంజూరు. పోలవరం నిర్మాణానికి రూ.12,500కోట్లు కేంద్రం అనుమతి పొందారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు రూ.25వేల కోట్లు పెట్టుబడులు, 75వేల మంది యువతకు ఉపాధికి కేంద్రం ఆమోదించింది. వాట్సాప్ సందేశానికి స్పందించిన మంత్రి నారా లోకేష్ 25 మంది దివ్యాంగ విద్యార్థుల మార్కుల మెమోల్లో మార్పులు చేసి ప్రతిష్టాత్మకమైన లలో ప్రవేశాలకు చొరవ డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించారు. రూ. 4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారు. ఒకేరోజు సభలు నిర్వహించడం అతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసింది. ప్రజావేదిక, ప్రజాదర్బార్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ 50 వేలకు పైగా అర్జీల స్వీకరించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమలోని 7 వెనుకబడిన జిల్లాలకు కేంద్రం నుండి ప్రత్యేక నిధులు కేటాయించారు, అదనంగా ప్రకాశం జిల్లాను చేర్చారు. విశాఖ రైల్వే జోన్ కు మడపర్లోవలో 52 ఎకరాలు పూర్తి హక్కులతో కేటాయింపు. ప్రభుత్వం పంచాయతీలకు రూ.1,452 కోట్లు విడుదల చేసింది. జగన్ పంచాయతీలు, మున్సిపల్ నిధులు రూ. 12 వేల కోట్లు దారి మళ్లించింది. టీడీపీ ప్రభుత్వం రైతులకు ధాన్యం బకాయిలు రూ. 1,674 కోట్లు విడుదల చేసింది. ఆరోగ్యశ్రీకి జగన్ 1600 కోట్లు బకాయిలు పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 700 కోట్లు బకాయిలు చెల్లించింది. నీరు-చెట్టు బకాయిలు రూ.256 కోట్లు చెల్లింపు జరిగింది. రాజధాని కౌలు రైతుల బకాయిలు రూ. 400 కోట్లు చెల్లించారు. పేదల గృహనిర్మాణ బకాయిలు రూ. 50 కోట్లు చెల్లింపు. వరదల్లో పంట నష్టం ఎకరాకు రూ.2 వేల నుండి రూ. 10 వేలకు పెంపు జగన్ రేషన్ బియ్యం మాత్రమే ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం బియ్యంతోపాటు పంచదార, గోదుమపిండి కూడా ఇవ్వడమైంది. మార్కెట్ లో కంది పప్పు రూ. 180 ఉంటే దాన్ని ప్రత్యేక కౌంటర్ల ద్వారా రూ. 150 కి తగ్గించారు. కొత్తగా మరో 4 వేల రేషన్ షాపులను ప్రారంభించబోతున్నారు. అక్రమ కేసుతో ఓ మహిళను వేధించిన ముగ్గురు ఐపీఎస్ లను సస్పెండ్ చేసి రాష్ట్రంలో రికార్డ్ సృష్టించాం. ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టారు. సెప్టెంబర్ 19 నుంచి ఆన్ లైన్ బుకింగ్. అందుబాటులోకి పోర్టల్, యాప్. విషపూరిత మద్యం స్థానంలో నాణ్యమైన అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉంచడమైంది. మద్యం ధరలు తగ్గుదలకు కృషి చేయడం జరుగుతోంది. చేనేత వృత్తిదారులకు జీఎస్టీ ఎత్తివేత, గృహ నిర్మాణానికి అదనంగా రూ. 50 వేలు మంజూరు చేయడం జరిగింది. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను రద్దు చేయడమైంది. నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.15 వేల నుండి రూ.25 వేలకు పెంచారు. 90 మంది ఎస్ టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించడమైంది. కోయభారతి టీచర్ పోస్టులు 700 భర్తీ. ఉపాధి పథకం ద్వారా 6.50 కోట్ల పనిదినాలు పెంచడం వల్ల 54 లక్షల మందికి అదనంగా లబ్ది చేకూరుతోంది. సీఎం చంద్రబాబు పది రోజులు విజయవాడలో బస్ లోనే ఉండి వరద బాధితులకు సత్వర సహాయ చర్యలు చేపట్టారు. రెట్టింపు సహాయాన్ని అందించారు. యుద్ధప్రాతిపదికన విజయవాడ వరద బాధితులకు టిఫిన్, భోజనాలు 10 రోజుల్లో 1.14 కోట్ల మందికి వాటర్ బాటిల్స్ 1.12 కోట్లు, పాల పాకెట్లు 35 లక్షలు, బిస్కెట్ పాకెట్స్ 46 లక్షలు, కోడిగుడ్లు 4 లక్షలు, కూరగాయలు 3,385 క్వింటాళ్లు అందించడమైంది. అచ్చుతాపురం ఫార్మా ప్రమాద మృతులు 17 మందికి ఒక్కొక్కరికి కోటి చొప్పున 17 కోట్లు, తీవ్రంగా గాయపడ్డ 36 మందికి ఒక్కొక్కరికి రూ. 50 లక్షలు, గాయపడ్డ 10 మందికి ఒక్కొక్కరికి 25 లక్షల ఆర్థిక సాయం అందించడం జరిగింది. తుంగభద్రలో కొట్టుకుపోయిన గేటును వరద సమయంలోనే బిగించి రాయలసీమకు సాగు, తాగునీటికి రక్షణ కల్పించడమైంది. బుడమేరు గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చడమైంది. ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టించిన 3 ఐరన్ బోట్లను తొలగించడమైంది. బీపీసీఎల్ కంపెనీ ఏపీలో 70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. 38. ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలపై జీవో విడుదల 39. ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీనే జీతాలు ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తిదాతల పేర్లు అర్చకుల వేతనాలు రూ. 10 వేల నుండి 15 వేలకు పెంపు గృహ నిర్మాణానికి రూ.4లక్షలు పెంపు, గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు పట్టా. ఎం ఎస్ ఎం ఈ లకు ప్రభుత్వ గ్యారంటీతో రూ.1000 కోట్ల రుణాలు. 77 వేల మంది %ఃబాఔబజా% విద్యార్థులకు స్టేట్ బోర్డులో పరీక్షలు రాసే వెసులుబాటు. ఆయాలు, వాచ్ మెన్ ల జీతాలు, ఇతర బకాయిలు రూ.89 కోట్లు విడుదల. సౌదీ ఎడారిలో దుర్భర స్థితిలో ఉన్న మామిడి దుర్గ, జుబేద, జుబేర్, వీరేంద్రను స్వదేశానికి తెప్పించిన మంత్రి లోకేష్ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాదియా అల్మాస్ కు రూ. 3 లక్షల ఆర్థిక సాయం . రాష్ట్రంలో భారీ విస్తరణ ద్వారా 15 వేల ఉద్యోగాల కల్పనకు %క్ఫుఉ% ను ఒప్పించిన నారా లోకేష్ ఫ్యాక్స్ కాన్ ను ఒప్పించి ఏపీలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్ల తయారీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, ఫుడ్ ప్రాసెసింగ్, రెన్యువబుల్ ఎనర్జీలలో పెట్టుబడులు పెట్టేందుకు టాటా గ్రూప్ సంసిద్ధత. గత ప్రభుత్వం బకాయి పెట్టిన గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్ లకు 178.5 కోట్లు విడుదల. అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కేళావత్ చరణ్ నాయక్ కు 3 లక్షల ఆర్థిక సాయం అందజేత మదనపల్లె డిగ్రీ కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి 23 నెలలుగా బకాయిపడ్డ జీతాలు విడుదల రూ.5 వేల కోట్ల సాయంతో సూర్యలంక, శ్రీశైలం, రాజమహేంద్రవరం, సంఘమేశ్వరంలలో పర్యాటకం అభివృద్ధికి కేంద్రం ముందడుగు 54. వెబ్ సైట్ పునరుద్ధరణ . తిరుపతితో సహ అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో మెంబరుగా ఒక బ్రాహ్మణ వర్గానికి చోటు ధూప దీప నైవేద్యాలకు రూ. 50 వేల లోపు వార్షిక ఆదాయం ఉన్న గుడులకు సాయం రూ. 5 వేల నుండి 10 వేలకు పెంపు. రూ.50 వేలకు పైనున్న గుడులకు రూ. 10 వేల నుండి 15 వేలకు పెంపు వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు 269 సూపర్ న్యూమరీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ 2,800 కోట్ల పెట్టుబడులతో గోద్రేజ్ కంపెనీ రాష్ట్రానికి రాక జిల్లా కేంద్రాలు, కార్పొరేషన్లలో 100 మహిళా వసతి గృహాల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలంగాణా నుంచి రూ.2,50 కోట్లు బకాయిలు రాబట్టడమైంది. మహిళల ఉచిత ప్రయాణ నిమిత్తం 1489 కొత్త బస్సుల కొనుగోలు ఉపాధి హామీ పథకం మెటీరియల్ క్రింద రూ.2 వేల కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం. బోగాపురం ఎయిర్ పోర్టును సీఎం, కేంద్ర మంత్రి సందర్శన యూట్యూబ్, గూగుల్, మహీంద్ర వంటి ప్రముఖ కంపెనీలతో భేటీలు . టీటీడీ లడ్డూల నాణ్యత పెంపు ముచ్చుమర్రి గ్యాంగ్ రేప్ నేరస్థులపై కఠిన చర్యలు కౌలు రైతులకు కోఆపరేటివ్ బ్యాంకు రుణాలు మైనార్టీ విద్యార్థులకు టెట్ లో ఉచిత శిక్షణ కోసం 19 కేంద్రాల ఏర్పాటు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పునరుద్ధరణ మదనపల్లె భూ కబ్జాలపై పబ్లిక్ హియరింగ్ సదస్సులు బోగాపురం, విశాఖ భూకబ్జాలపై పబ్లిక్ హియరింగ్ తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో మంత్రులు, పార్టీ నాయకులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ గార్ల అర్జీల స్వీకరణ సీఎం పర్యటనలకు పరదాలు లేవు, ట్రాఫిక్ అంతరాయాలు లేవు, చెట్ల నరికివేతలు లేవు. గత ప్రభుత్వ దోపిడీలపై 7 శ్వేతపత్రాలు విడుదల. మైనింగ్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల సస్పెన్షన్లు విభజన సమస్యలపై ఏపీ, టీఎస్ ముఖ్యమంత్రుల బేటీ. రాజధాని రైతులకు కౌలు 5ఏళ్ల పొడిగింపు. ఇల్లు లేదని గోడు చెప్పుకున్న రాములు నాయక్కు ఇళ్ల కేటాయింపు. రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు. స్కాన్ చేస్తే భూమి సరిహద్దులు, లోకేషన్ వచ్చేలా క్యూ ఆర్ కోడ్ తో పాస్ పుస్తకాలు. భూముల రీ సర్వే నిలిపివేత. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఐదుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటు. శ్రీశైలంలో జలహారతి ఇచ్చిన ముఖ్యమంత్రి - 20ఏళ్ల తరువాత జూలైలో నిండిన శ్రీశైలం రిజర్వాయర్. జలకళతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లు. ఆరుద్రకు ఆర్థిక సహాయం అందజేత. అమరావతి రింగ్ రోడ్డు, రైల్వే లైన్కు కేంద్రం ఆమోదం. విశాఖ స్టీల్ ను సందర్శించిన కేంద్రమంత్రి కుమారస్వామి - ప్రైవేటీకరణ చేయబోమని హామీ. ఇళ్ల నిర్మాణాలకు రూ. 4లక్షలకు పెంపు. పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లుకు పెంపు. రూ.250 కోట్లతో %ఒఉష్ప% మేనేజ్మెంట్ స్కూల్. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ గా బీసీ ఉన్నతాధికారి పి. కృష్ణయ్య నియామకం. యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీ మేరకు బంగారుపాళెంలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు ఎన్టీఆర్ విదేశీ విద్య బకాయిలు రూ.32కోట్లు విడుదల. పోలవరం ఎడమగట్టు ప్రధాన కాల్వ విశాఖ వరకు ఉత్తరాంధ్ర సాగు, త్రాగు జలాలకు రూ.959 కోట్లు కేటాయింపులు, పాలనామోదం. నెల్లూరు జిల్లా దామవరం విమానాశ్రయ ల్యాండ్ అక్విజిషన్కు రూ.96కోట్లు ఆమోదం. విద్యుత్ కోతలు లేవు. విద్యుత్ ఛార్జీల బాదుడు లేదు. నూజివీడు ఐఐటీలో కలుషిత ఆహార ఘటనకు కారణమైన ఫుడ్ కాంట్రాక్టర్ల తొలగింపు రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల మరమ్మతులకు రూ.290 కోట్లు, వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తిప్రదాతల పేర్లు పెట్టామన్నారు. జగనన్న విద్యాకానుక - సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర జగనన్న గోరుముద్ద - డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం - జగనన్న ఆణిముత్యాలు - అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం విజయవాడలో హెల్త్ యూనివర్సిటీకి డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా పునరుద్ధరణ అయిదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ, 7.5 లక్షల మందికి ఉపాధి లక్ష్యా. గలుగా సీయం చంద్రబాబు గుజరాత్ లోని గాంధీనగర్ లో జరిగిన ప్రపంచ పునరుత్పాదక పెట్టుబడుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. రవీందర్ ,ఎం.ఆర్.ఓ. వెంకటరత్నం , డి.పి.ఓ. రవి కుమార్ ,జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ ,మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు మరియు అధికారులు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా అమర సింహ జన్మదిన వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 21**

జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, అమర సింహ జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం పొదిలిలో ఘనంగా జరిగాయి పట్టణ చిన్న బస్టాండు శివారులోని అమరశింహ పెట్రోల్ బంకు ఆవరణలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమరశింహ అభిమానులు భారీ కేక్ ఏర్పాటు చేసి, అమర సింహ చేత కట్ చేయించి, పంచిపెట్టారు అలాగే అమరసింహకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు తనపై అభిమానం ఉంచి తన జన్మదిన వేడుకలు నిర్వహించిన తన అభిమానులు, స్నేహితులకు అమరశింహ తన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పొదిలిలో ఇరువర్గాల ఘర్షణ

### కేసు నమోదు చేసిన పోలీసులు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 21**

పొదిలి లో ఇరు వర్గాలు ఘర్షణ పడటంతో పాటు కొట్లాడుకున్న సంఘటనపై శుక్రవారం రాత్రి పొదిలి పోలీసులు కేసు నమోదు చేశారు పట్టణంలోని నవాబు మిట్టకు చెందిన షేక్ ఖాదర్ భాష అనే యువకుడిని అదే ప్రాంతంలో నివసిస్తున్న షేక్ ఇంతియాజ్, ఎస్ షాహిద్, రియాజ్, సుకూర్, ముల్లా మదారోలి, అప్రోచ్ అని యువకులు పాత కష్టాలను మనసులో పెట్టుకొని దాడి జరిపి కొట్టి గాయపరిచారు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన చెప్పారు అలాగే ఖాదర్ బాషా వర్గీయులు కూడా నిందితులపై దాడులు జరపడం జరిగిందన్నారు ఈ సంఘటనపై కూడా కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై వేమన తెలిపారు.

## జయహో గురజాడ.. నేటి తరానికి నీమాట అడుగుజాడ...




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 21**

నాటి సమాజంలో దురాచారాలను రూపుమాపడం కోసం కవిత్వాన్ని బలమైన ఆయుధంగా నమ్మిన సంఘసంస్కర్త"గురజాడ". యని ఆనాటి సమాజంలో పేరుకుపోయిన రుగ్మతలను రూపుమాపేందుకు, ప్రజలను చైతన్య పరిచేందుకు తన రచన ద్వారా అవిరళ కృషిచేసిన నవయుగ వైతాళికుడు. "గురజాడ" యే ఆడపిల్ల దేశానికి గర్వ కారణము. ఆధునిక మహిళ చరిత్రను తిరగ రాస్తుందని చెప్పిన ధార్శనికుడు.. "గురజాడ" నేనని జన విజ్ఞాన వేదిక రాష్ట్రనాయకులు పి. స్వరూపరెడ్డి పేర్కొన్నారు శనివారం రాచర్ల లోని స్పదన విద్యాసంస్థల్లో నిర్వహించిన గురజాడ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిచారు ఈకార్యక్రమంలో పి.స్వరూపరెడ్డి పాల్గొని ప్రసంగించారు. పరీక్షా విధానము విద్యార్థులను మానసిక శ్రమకు గురి చేస్తూ, జ్ఞాన పరీక్ష నుండి జ్ఞాపక పరీక్షగా మారుతుందనే ఆనాడే చెప్పిన అభ్యుదయ కవితా పితామహుడు "గురజాడ"అన్నారు. ప్రజల కోసం వాడుక భాషను ప్రగతిశీల భావాలతో ముందుకు తీసుకెళ్లిన మహాకవి "గురజాడ". యని పండితులకు అర్థమయ్యే గ్రాంధికము సామాన్యులకు అక్కరకు రాదని తేల్చేసిన భాషాభిమాని, కవిశేఖరుడు సామాన్యులకు అర్థమయ్యేదే సరైన భాష అంటారు గురజాడ. 'నాది ప్రజల ఉద్యమం. ఎవరిని సంతోష పెట్టడానికైనా దానిని వదులుకోలేను.'అని స్పష్టంగా ప్రకటించిన మహాకవి గురజాడ అప్పారావు. దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా వొట్టి మాటలు కట్టిపెట్టవోయ్ గట్టిమేల్ తలపెట్టవోయ్. అని చాటి చెబుతూ గురజాడ రచించిన దేశభక్తి గీతాన్ని ఇప్పటికీ తెలుగువారి గళం గానం చేస్తూనే ఉంది. ఆయన రాసిన కన్యాశుల్కం నాటకంలోని పాత్రల మాటలు తెలుగువారి నోట పలుకుబడులై నిలిచే ఉన్నాయనిపేర్కొన్నారు. 'మన వాళ్ళు ఉట్టి వెధవాయిలు. నాతో మాట్లాడటమే ఒక ఎద్యుకేషన" అంటూ కన్యాశుల్కం నాటకంలో గిరిశం పాత్ర ద్వారా గురజాడ పలికించిన మాటలు, ఎవరు మరచిపోతారు గురజాడ రచనల్లో కన్యాశుల్కం (నాటకం) అగ్రగణ్యమైనదని. కన్యాశుల్కం దురాచారాన్ని విమర్శిస్తూ గురజాడ రచించిన ఈ నాటకం భారతీయ భాషల్లో వెలువడిన ఉత్తమోత్తమమైన రచనలలో ఒకటని. వాడుక భాషలో, విజయనగర ప్రాంత యాసలో రాసిన ఈ నాటకం ఈనాటికీ పాఠకులను అలరిస్తూ ఉందన్నారు. నవయుగ కవితావైతాళికుడు గిడుగు రామ్మూర్తి పంతులుకు మెట్రిక్యులేషనలో క్లాస్‌మేట్ అయిన గురజాడ అప్పారావు కందుకూరి వీదేశలింగం పంతులు లోని సంఘ సంస్కరణ, గిడుగులోని భాషా సంస్కరణలు తీసుకుని రెండింటినీ మేళవించి ఒక సాంఘిక విప్లవం తీసుకువచ్చారన్నారు. మనలోని ఆంగ్లభాషా వ్యామోహాన్ని ఎత్తి చూపుతూ, మాతృభాషలో విద్యా బోధన సాగాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతారు గురజాడ. గురజాడ విద్యార్థి దశలోనే తెలుగు, ఆంగ్లంలో కవితలు రాశారని.



ఆంగ్లేయుల వలె తాను కంటికి కనిపించినదే నమ్ముతానని, ఊహాజనితాలకు తావివ్వనని ప్రకటించారని పేర్కొన్నారు. పద్య సాహిత్యం ప్రజల వద్దకు చేరదని 'ముత్యాల సరాలు' ద్వారా ఒక కొత్త చందస్సు సృష్టించారని. తేలిక పదాలతో చెప్పదలచు కున్నది ప్రజలకు అర్థమయ్యేలా రాశారన్నారు. సాహిత్యానికి ఒక కొత్త ఒరవడి సృష్టిస్తూ 'దేశమంటే మట్టి కాదోయ్, దేశ మంటే మనుషులోయ్' అని తన దేశభక్తి గీతంలో సమాజానికి ప్రబోధించారని.'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ,దిద్దుబాటు వంటి రచనలు ఆయన చేసారన్నారు. స్త్రీ విద్య ఆవశ్యకతను ఏనాడో చాటి చెప్పిన గురజాడ స్త్రీలు విద్యావంతులు కావాలని, వంట గదిని దాటి బయటకు రావాలని, ఉత్పత్తిలో వారు కూడా భాగస్వాములైన నాడే ఈ సమాజం అభివృద్ధి చెందుతుందని చాటి చెప్పారు గురజాడ అన్నారు. స్త్రీలు ఆత్మరక్షణ కోసం యుద్ధ విద్యలు నేర్చుకోవాలని ఆనాడే చెప్పారన్నారు. వాడుక భాష ప్రచారం చేసేందుకు సాహిత్యాన్ని ఒక సాధనంగా వాడుకున్నారని. ప్రజల భాషకు పట్టం కట్టిన ప్రజాకవి గురజాడ1862 సెప్టెంబర్ 21న జన్మించిన గురజాడ 1915 నవంబర్30న తుదిశ్వాస విడిచారన్నారు.

## ఎస్సైటి కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన యారవ శ్రీనివాసులు




**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 21**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు శనివారం నూతన ఎస్సై టి కిషోర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి ఏం సి చైర్మన్ యారావ శ్రీనివాసులు మరియు టిడిపి నాయకులు. అనంతరం ఎస్సై టి కిషోర్ బాబుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌస్ భాష (నబిసా), పిడుగు శీను, ఆర్ఆర్ రఫీ, మన్నెం రమణయ్య, రసూల్ (కావేరి)వాయునేని రాఘవులు, మండల రమణయ్య, మొబీనా మౌలాలి, శేషం మోసే, తదితరులు పాల్గొన్నారు.

## సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాసంఘాల నాయకుడు

**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 21:**

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కంభం సీఐ కే. మల్లికార్జున ను కంభం పట్టణానికి చెందిన ప్రజాసంఘాల నాయకుడు టి. శేఖర్ పి .షాహిద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సిఐని ఘనంగా పూలదండలతో సన్మానించడం జరిగింది.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు

## అందించడం చంద్రబాబుకే సాధ్యం -మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలో హామీలు అమలు..

## జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం కుక్కలు చించిన విస్తరిచేశాడు -రాష్ట్ర టిడిపి నాయకులు షేక్ కరీముల్లా...







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 21**

స్థానిక 20వ వార్డు లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సచివాలయం వద్ద జరిగిన సభకు మున్సిపల్ చైర్మన్ అధ్యక్షత వహించారు సభ కార్యక్రమానికి ముందుగా ఇంటింటికి వెళ్లి వంద రోజుల ప్రభుత్వం గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజలు 100 రోజుల ప్రభుత్వం చాలా బాగుంది అన్నారు.వార్డు పరిధిలో సమస్యలు వివరించారు. త్వరలోనే అవన్నీ పూర్తి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. సభలో పాల్గొన్న, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా మాట్లాడుతూ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని పట్టణంలో నిన్న నాలుగు వార్డుల పరిధిలో నిర్వహించామని తెలిపారు,చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని నమ్మి కూటమి ప్రభుత్వానికి 164 సీట్లు ఇచ్చి బ్రహ్మాండమైన మెజార్టీ ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని జగన్మోహన్ రెడ్డి దుర్వినియోగం చేశాడు కాబట్టే ప్రతిపక్ష హోదా కూడా లేకుండా 11 సీట్లకే పరిమితం అయ్యాడు. వినీతిచేసి,దోచుకోవడం తప్పితే గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదు. ప్రజలకు మంచి చేయకపోతే ప్రజలు ఎలా బుద్ధి చెప్తారో జగన్మోహన్ రెడ్డిని చూసి నేర్చుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి నెట్టి వేయబడిందని. రాష్ట్రాన్ని కుక్కలు చించిన విస్తరి లాగా సర్వనాశనం చేయడమే కాకుండా . రాష్ట్ర ఖజానాను దివాళా తీయించి. సొంతంగా జేబ్రాండ్ల పేరుతో నాసిరకమైన మద్యం బాటిళ్లను అమ్మి వేలకోట్ల డబ్బులు తన సొంత ఖజానాని నింపుకున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లా నేతృత్వంలో 100 రోజుల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలనలో పెన్షన్ రూ 4వేలు చేశాం,ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తారని.ఈ వంద రోజుల్లో బ్రహ్మాండమైన పరిపాలనను. మనందరం కళ్లారా చూసాం భవిష్యత్తులో కూడా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తారని స్పష్టం చేశారు.

**సంక్షేమ పథకాలు అందించడం చంద్రబాబుకే సాధ్యం : చైర్మన్ రఫాని...!..:** సభా అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ రఫానీ మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అందించడం చంద్రబాబుకే సాధ్యంమౌతుందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అనీ ప్రజలు మెచ్చుకునే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వపాలన ఉందని పేర్కొన్నారు , గత ప్రభుత్వంలో మున్సిపల్ చైర్మన్ గా పని చేసే క్రమంలో అందరు బాగుండాలి అందరికీ సంక్షేమ పథకాలు అందలన్న లక్ష్యంతోటే పని చేయడం జరిగిందని తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవడం చిలకలూరిపేట అభివృద్ధిలో తనదైన చెరగని ముద్ర వేసుకున్న మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తొలిసారి కౌన్సిల్ సమావేశ మందిరంలో ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చిన సమయంలో సంఖ్యాబలంతో పనిలేదు ఎన్నికలప్పుడే రాజకీయాలు ఎన్నికల అనంతరం ప్రజాకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా మనందరిపై ఉందని వైసిపి నేతలతో కలిసి పనిచేయటం లో నాకు ఎటువంటి అభ్యంతరం లేదని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా నేను పనిచేస్తానని స్పష్టం చేయడమే కాకుండా నా ఆరోగ్య పరిస్థితులను అడిగి మరీ తెలుసుకుని ధైర్యం చెప్పటమే కాకుండా ఆత్మీయగా పలకరించడం నేను అదృష్టంగా భావిస్తున్నానని, అందుకనే సుదీర్ఘకాలంగా శాసనసభ్యునిగా ఈ ప్రాంత అభివృద్ధిలో చేరగని ముద్ర వేసుకున్న ప్రత్తిపాటి పుల్లారావు సారధ్యంలో పట్టణ అభివృద్ధి కోసం ఆయన తో కలిసి పనిచేయాలని తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగిందని దీంట్లో ఇంకొకరి ప్రమేయం గానీ ఎటువంటి ఒత్తిళ్లు గాని ప్రలోభాలు గాని జరగలేదని ఆయన ఇచ్చిన పిలుపుమేరకు ఆయనతో కలసి పని చేయాలనే సంకల్పం తోటి పార్టీలో చేరడం జరిగిందని , తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పని చేయడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు చైర్మన్ లను గెలిపించిన 20వ వార్డు ప్రజలకు ఈ వార్డ్ మాజీ కౌన్సిలర్లకు మాజీ మున్సిపల్ చైర్మన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సిబ్బంది, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు తేళ్ల సుబ్బారావు. ఎస్ఎస్ సుభాని. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు , షేక్ అజారుద్దీన్, తోట బ్రహ్మ స్వాములు. పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ హనీఫ్. మైనార్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు షేక్ జానీ భాష మైనార్టీ సెల్ పల్నాడు జిల్లా నాయకులు ముల్లా కరిముల్లా. నియోజవర్గ ఎస్సీ సెల్ నాయకులు కొండా వీరయ్య, తెలుగు మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి. అందెల సౌరి, మాజీ కౌన్సిలర్ తాండవ కృష్ణ, అంజమ్మ, మద్ది కన్యాకుమారి, కౌన్సిలర్ కౌన్సిలర్ నసీమా బేగం. వార్డు అధ్యక్షులు మద్ది శివశంకర్ గుప్త వార్డు సెక్రెటరీ షేక్ సుభాని (మటన్) కొత్త కోటేశ్వరావు వార్డు అధ్యక్షులు షేక్ కరీముల్లా. మహమ్మద్ మాలిక్ .మహమ్మద్ రఫీ. తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభంలో ఉన్న సంక్షేమ పథకాలు అమలు...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 21:**

సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే "ఇది మంచి ప్రభుత్వం" అని ప్రజల చేత అనిపించుకుంది కూటమి ప్రభుత్వం. దిగ్విజయంగా వంద రోజులు పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రి ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాలు మేరకు చిలకలూరిపేట మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ ఆధ్వర్యంలో కట్టుబడివారిపాలెం, యడవల్లి గ్రామాలలో "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి గంజి శ్రీనివాసరావు ,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కే.శ్రీనివాసరావు మరియు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ప్రజాప్రభుత్వానికి మద్దతుగా నిలవడం జరిగింది.

## అనధికారకంగా నిల్వచేసిన టపాకాయలు సీజ్



**పలమనేరు సెప్టెంబరు 21 (పెన్ పవర్):**

పట్టణంలోని అయ్యాకన్నవీధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి రికార్డులు లేకుండా టపాకాయలను ఓవ్యక్తి ఉంచడాన్ని గుర్తించిన పలమనేరు సీఐ నరసింహరాజు తన సిబ్బందితో దాడులు చేపట్టారు.ఈ మేరకు సుమారు పది లక్షల విలువగల టపాసులను స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ టపాకాయలను శంకర్ శెట్టి అనే వ్యక్తి అక్రమంగా అమ్ముతున్నట్లు సమాచారం.దీంతో సిఐ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుఅధికారుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.




## జగన్‌ను నమ్మితే భవిష్యత్తు అంధకారమే...

### 100 రోజుల అభివృద్ధి చూసి కూటమి పార్టీలవైపు అడుగులు

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 21:**

అహంకారంతో నియంతలా వ్యవహరించిన వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌కు ఇప్పుడు తత్వం బోధపడుతుందని, జగన్‌ను నమ్మి మోసపోయిన నాయకులంతా ఆ పార్టీని వీడుతున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జగన్ విధానాలు, వైఖరీ, వ్యవహార శైలి, తలకెక్కిన అహంకారం, కక్షసాధింపే పాలనగా భావించిన తీరే వైసీపీ ఘోర పరాజయానికి కారణమని ఆ పార్టీని వీడుతున్న నాయకులే స్వయాన చెప్పటం విశేషమన్నారు. రానున్న రోజుల్లో ఆ పార్టీ పూర్తిగా ఖాళీ కావడం ఖామయని వెల్లడించారు.

**ప్రజలకు దూరమైన జగన్**

ఎన్నికలలో వైసీపీ ఘోరాతి ఘోరమైన పరాజయాన్ని చవిచూసి, కనీసం విపక్ష హోదా కూడా లేకుండా కేవలం 11 స్థానాలలో మాత్రమే విజయం సాధించి రాష్ట్రంలో నామమాత్రంగా మిగిలిందన్నారు. . ఈ పరాజయం తరువాత వైసీపీలో జగన్ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ, ఆయనకు సన్నిహితులుగా మెలిగిన వారు ,బంధువులు సైతం పార్టీని వీడారని వెల్లడించారు. పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం పార్టీని వీడటానికి సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులంతా జగన్ హయాంలో డమ్మీలుగా మిగిలిపోయారని, పార్టీలో నంబర్ వన్ నుంచి చివరి వరకూ అంతా జగనే అన్నట్లు నడిచిందని చెప్పారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, వాటిని పరిశీలించకుండా పరదాల మాటున ఉండి అన్ని సలహాదారు చెప్పినట్లే చేశారని అందుకే జగన్ ప్రజలకు దూరమయ్యారన్నారు. ఇకనైనా జగన్ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహించి ప్రజాపయోగ సలహాలు, సూచనలు అందజేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. లేని పక్షంలో వైసీపీలో జగన్ ఒక్కరే మిగిలే అవకాశం ఉందని జోస్యం చెప్పారు.


## మండల సీనియర్ టిడిపి నేత వీరం రెడ్డి వీర రాఘవరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

**వయోభారం ,అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ జెడ్పిటిసి సభ్యులు రాఘవరెడ్డి.**

**ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని, మందులు సకాలంలో వేసుకుంటూ తగిన ఆహారం తీసుకోవాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి సూచనలు.**

**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 21**

కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొమరోలు మాజీ సర్పంచ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ,జిల్లా మాజీ రైతు సంఘం నాయకులు వీరం రెడ్డి వీర రాఘవరెడ్డిని శనివారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పరామర్శించారు .వీర రాఘవరెడ్డి గత కొంతకాలంగా వయోభారంతో అనారోగ్యంతో బాధపడుతూ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. దీనితో రాఘవరెడ్డి లేని లోటు టిడిపి కార్యక్రమాలలో స్పష్టంగా కనిపిస్తున్నది. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం కలిగి, రాజకీయ చాణిక్యునిగా పేరు ప్రఖ్యాతలు పొందిన వీర రాఘవరెడ్డి అనారోగ్యంతో ఇంటికి పరిమితం అయ్యారు. కాగా శనివారం కొమరోలు లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కార్యక్రమం అనంతరం మాజీ ఎంపీటీసీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నేత తన సోదరుడు ముత్తుముల సంజీవరెడ్డి నివాసానికి వచ్చారు. ఆ సందర్భంగా అల్లుడు సంజీవరెడ్డి ఇంటికి వచ్చి అక్కడ కుర్చీలో కూర్చుని ఉన్న తమ మామ వీరం రెడ్డి వీర రాఘవరెడ్డి ని చూసిన అశోక్ రెడ్డి ఆనందంగా దగ్గరికి వెళ్లి ఆయన పక్కన కూర్చుని ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను



అడిగి తెలుసుకుని ,వైద్యుల సలహా మేరకు సకాలంలో మందులు వేసుకుంటూ ,తగిన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని సూచనలు సలహాలు ఇచ్చారు. చాలా కాలం తర్వాత మామా అల్లుళ్లు కలవడంతో ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. మామా అల్లుడు కొద్దిసేపు ముచ్చటించుకున్నారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు పులకుర్తి వెంకటేశ్వర్లు, ముత్తముల సంజీవరెడ్డి, తిరుమలరెడ్డి, చలి చీమల శ్రీనివాస చౌదరి, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు గజ్జలకొండ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సీఐ సుబ్బానాయుడు నీ అభినందించిన: ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 21**

తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల పరిష్కారంలో విశేష కృషి చేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బానాయుడును అభినందించి, అవార్డును ప్రధానం చేసిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి. ఈ సందర్భంగా సిఐ సుబ్బానాయుడును నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి






**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 21**

అధిక వర్షాల కారణంగా నష్టపోయిన వరి పంట రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని బాపట్ల వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణవేణి తెలిపారు.జిల్లా వ్యవసాయ కేంద్రం రైతు శిక్షణా కేంద్రం ఆర్కే వీవై రాఫ్తార్ సౌజన్యంతో బాపట్ల శాస్త్రవేత్తలు శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని అద్దేపల్లి గ్రామంలో క్షేత్ర ప్రదర్శన గావించారు అనంతరం అద్దేపల్లి రైతు సేవా కేంద్రం లో రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఏ డి ఏ హక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు మెలకువలు పాటించి ఎరువుల వాడకం సమగ్ర సస్యరక్షణ పై వివరించారు,బాపట్ల విజయనిర్మల ఏరువాక కేంద్రం సైంటిస్ట్ డి. మరళీధర్,వరి వ్యవసాయ పరిశోధనా స్థానం డాక్టర్.కృష్ణవేణి.డి ఆర్ సి బాపట్ల ఏ డి ఏ అక్తర్ హుస్సేన్, రేపల్లె ఏ డి విజయ్ బాబు,భట్టిప్రోలు మండల వ్యవసాయాధికారి జి. మీరయ్య పాల్గొనటం జరిగినది.అదకవరషల వల్ల వరి పంట నష్ట పోయిన రైతులకు,తక్కువ కాలపరిమితి వరి వంగడాలను వేసుకోవలెనని తెలిపారు.ఎన్ ఎల్ ఆర్-34499 ఎం టి యు రకాలు మరియు రెండవ పంటగ మినుము,పెసర సాగు చేసుకో వాలని చేయట్లేదు ని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ కళాశాల జాతీ య సేవా విభాగం(ఎన్.ఎస్.ఎ స్)ఆధ్వర్యంలోస్వచ్ఛతహైసేవ




**చీరాల, సెప్టెంబర్ 21, పెన్ పవర్**

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నా లజీ యన్.యస్.యస్. విభా గం వారి ఆధ్వర్యంలో, స్వచ్ఛ త హై సేవా కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు, కళాశాల సెక్రెటరి వనమా రామకృష్ణారావు, కర స్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తంగా తెలిపారు. కళాశాల జాతీయ సేవా విభా గం(ఎన్.ఎస్.ఎస్.)వారి ఆధ్వ ర్యంలో, స్వచ్ఛత హై సేవా కా ర్యక్రమాన్ని నిర్వహించినట్లు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలతో, ప ర్యావరణ కాలుష్యం ఏర్పడు తుందని, వీలైనంత వరకు ప్రతి వ్యక్తి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిం చి, పర్యావరణాన్ని కాపాడాల ని తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా, కళాశాల ప్రాంగ ణంలో వ్యర్థంగా పడి ఉన్న, సుమారు 85 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలను, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు సేక రించి, వాటిని రీ సైకిలింగ్ కు పంపించినట్లు తెలిపారు. యన్.యస్.యస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి.జ్యోతి స్వ రూప్ ఆధ్వర్యంలో, నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకు లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొబ్బిళ్ళకోటూరులో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి





**పలమనేరు సెప్టెంబర్ 21,(పెన్ పవర్):**

మున్సిపాలిటీ పరిధిలోని 8వవార్డు గొబ్బిళ్ల కోటూరులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగా గ్రామస్తులు, టీడీపీనాయకులతో పాటు అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వంద రోజుల పాలనలో కూటమిప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించడంతో పాటు నియోజకవర్గంలో జరిగిన, మరియు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన క్లుప్తంగా వివరించారు. స్త్రీశిశుసంక్షేమశాఖ కార్యక్రమంలో ఎమ్మెల్యే అలాగే స్త్రీశిశు సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పాల్గొని గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు ప్రభుత్వం తరపున పోషణ వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ శారదమ్మ సుబ్రహ్మణ్యం గౌడ్, వైస్ చైర్మన్ గులషన్,మున్సిపల్ కమిషనర్ రమణ రెడ్డి, తహసీల్దార్ ఇన్బనాథన్,సి.డి.పి.ఓ ఇందిరాప్రియ దర్శిని లతో పాటు మాజీ ఏ ఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్.బి.సి కుట్టి, గిరిబాబు, నాగరాజు, ఖాజా పీర్, శ్రీధర్, మదన్, చాంద్బాషా,బి.ఆర్.సి కుమార్,సుబ్బ నాగయ్య,గణేష్,మురళి, చెంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య







**వేటపాలెం, సెప్టెంబర్ 21,పెన్ పవర్**

రాష్ట్రంలో ప్రజా సంక్షే మమే ధ్యేయంగా, ఎన్డీఏ కూ టమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. వేటపాలెం మండల పరిధిలోని, చల్లారెడ్డి పాలెం గ్రామం నందు, ఎమ్మెల్యే మద్దు లూరి మాలకొండయ్య ఆధ్వ ర్యంలో నిర్వహించిన, ఇది మంచి ప్రభుత్వం 2వ రోజు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సీనియర్ నాయ కురాలు డాక్టర్ సజ్జా హేమలత కూడా ఎమ్మెల్యే కొండయ్య తో పాటు హాజరయ్యారు. ప్రజల దగ్గర నుండి ఎమ్మెల్యే కొండ య్య వినతి పత్రాలు తీసుకు న్నారు.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే కొండయ్య మాట్లాడుతూ, 100రోజుల ఎన్డీఏ పాలనలో, సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాల అమ లుతో, ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంద న్నారు. అవ్వా తాతల పెన్షన్ రు.4వేలు, వికలాంగుల పెన్షన్ రు.6వేలు,లక్షలాది మంది పేద ల ఆకలి తీర్చే "అన్న క్యాంటీ న్లు, యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ", ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితు లను ఆదుకోవడం లాంటి, అనేక సంక్షేమ కార్యక్రమాలతో, ప్రభుత్వం ప్రజల ఆదరాభిమా నాలతో, ముందుకు సాగుతుం దన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్ర జా ప్రభుత్వాలు ఉన్నాయని, ప్రజల కోసమే పని చేస్తున్నా యని తెలిపారు. కార్యక్రమం లో అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## తిరుమల లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేసి మనోభావాలు దెబ్బతీశారు -ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్21**



మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఓ మతానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీశారని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు అందించే లడ్డు ప్రసాదంలో ఆవు నెయ్యి కాకుండా జంతువుల నుంచి తీసిన కొవ్వుతో లడ్డులను తయారు చేసి ఓ మతానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీసేలా జగన్ వ్యవహరించారన్నారు.పరిపాలకుడు రాజ్యంలో ఉన్న ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని కానీ ఈ రకమైన పోకడలకు పోవటం మంచిది కాదని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.మన ఆగమ శాస్త్రం ప్రకారం ఏ రకంగా నిర్వర్తించాలో ఆ పద్ధతి ప్రకారం ఆవు నెయ్యిని ఉపయోగించి అన్ని రకాలగా నాణ్యమైన లడ్డును అందించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వం కక్షపూరితమైన పరిపాలన చేసిందన్నారు. పేద ప్రజలకు ఏదో చేస్తామని అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ పేదల రక్తం తాగారని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు స్వయంగా వారి వద్దకే వెళ్లి వారి సమస్యలు పరిష్కరిస్తుందన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి దాతల సహకారం ఎనలేనిది : శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, సెప్టెంబర్ 21**

కనిగిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి దాతల సహకారం ఎనలేనిదని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. శనివారం వైద్యశాల అభివృద్ధి నిమిత్తం పట్టణ ప్రముఖులు రూ. 1.30 లక్షల నగదును శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధి నిమిత్తం దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో బీవీఆర్, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, ప్రకాష్, కృష్ణ, మూర్తి, ముక్కంటి, శేఖర్, బాలు, ఏఆర్ రాజు, ముత్యాల శ్రీను, బారాహిమాం తదితరులు ఉన్నారు. అలాగే కేపి అగ్రహారం గ్రామానికి చెందిన యేరువ చెంచిరెడ్డి రూ.50 వేలు వైద్యశాల అభివృద్ధికి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు.

## రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 21:**

బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం లోని భట్టిప్రోలు గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఎన్నో వేల ఎకరాల పంట నష్టం జరిగింది.వీటిలో కంద, పసుపు,అరటి, కూరగాయలు,మరియు,వరి పూర్తిగా నీట మునిగి రైతులు నష్టపోయారు. సన్న కారు రైతులు కవులకు వేసి పంటకు సంబంధించిన ఎరువులు వేసి భారీగా నష్టపోయారన్నారు.వరదలు,వర్షాలు వచ్చి 20 రోజులు గడిచిన ప్రస్తుత ప్రభుత్వం పంట నష్టం గురించి కానీ,విత్తనాల విషయం లో గానీ కాలయాపన చేస్తున్నారని లలిత కుమారి అన్నారు.గత ప్రభుత్వం ఈపాటికి రైతు భరోసా కౌలు రైతు కార్డు,ఈక్రాప్ చేసుకుని రైతులకు సబ్సిడీ విత్తనాలు అందించే వారన్నారు. వర్షభావానికి గురైతే 15 రోజులు లోపే పంట నష్టం,విత్తనాలు ఇవ్వాల్సింది ఇంతవరకు ఇవ్వలేదని ఆమె అన్నారు.ప్రస్తుత పరిస్థితిలో పంట నష్టం వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆమె కోరారు.

## ఆర్టీసీ బస్‌లో ప్రయాణిస్తున్న విద్యార్థికి గాయాలు

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 21**

గిద్దలూరు మండలం నరవ గ్రామ సమీపంలో కొమరోలు నుండి ఆర్టీసీ బస్సు గిద్దలూరు కు వస్తుండగా గిద్దలూరు నుంచి ఇనుప గేటు లోడుతో ఆటో వెళ్తుండగా నరవ గ్రామ సమీపంలో చూవ్వలు బస్సు వెనుక వైపు సీటు అద్దాలను తగలడంతో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థికి తగలటంతో గాయాలు అయ్యాయి. గిద్దలూరు పట్టణంలో ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదువుతున్నతునట్లు మల్లారెడ్డి పల్లె కు చెందిన విద్యార్థి గా గుర్తించారు.



## పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

### ఆనారోగ్యంతో బాధపడే వారికీ ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 21**



గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చిన్న కంభం గ్రామానికి చెందిన కిల్లా సూర్యనారాయణ కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి చెక్కును అందచేశారు. కంభం మండలం, చిన్న కంభం గ్రామానికి చెందిన సూర్యనారాయణ గత కొన్ని రోజులుగా లంగ్స్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్, పంజాగుట్టాలోని నిమ్స్ లో అడ్మిట్ చేయించారు. మెరుగైన చికిత్స చేయించుకొనే స్థోమత లేని కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వివరించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ ఓ సి ద్వారా రూ. 2,00000 లు రెండు లక్షల రూపాయలు మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందచేశారు.. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ సమస్యను చెప్పిన వెంటనే ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్పందించి మాకు ఆర్థిక సహాయం అందించారని ఆయన చేసిన సహాయాన్ని ఎన్నటికీ మరువలేమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తం అని, గత తెలుగుదేశం హయాంలో గిద్దలూరు నియోజకవర్గంలో సుమారు 25 కోట్ల రూపాయలు వివిధ ఆనారోగ్య కారణాలతో బాధపడే వారికీ ఆర్థిక సహాయం అందించటం జరిగిందని గుర్తు చేశారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## మడమొక్కల నర్సరీ నిర్వహణ తీరు భేష్.. డి.ఎఫ్.ఓ. ఎల్. భీమయ్య




**వేటపాలెం, సెప్టెంబర్ 21,పెన్ పవర్**

మడమొక్కల నర్సరీ నిర్వహణ తీరు భేషుగ్గా ఉంద ని, నర్సరీ నిర్వాహకులను, డి.ఎఫ్.ఓ. ఎల్. భీమయ్య అభినందించారు. వేటపాలెం మండలం, పొట్టి సుబ్బయ్య పాలెం గ్రామం, సముద్ర తీరం పరిశుభ్రత కార్యక్రమం అనం తరం, బాపట్ల జిల్లా అటవీ శాఖ అధికారి డి ఎఫ్ ఓ ఎల్ భీమయ్య, ట్రీ ఫౌండేషన్, ఐ. టి.సి. బంగారు భవిష్యత్ ల ద్వారా, నిర్వహిస్తున్న మడ మొక్కల నర్సరీని సందర్శించి, నర్సరీలో మొక్కలు పెంచవల సిన యాజమాన్యం గురించి, నర్సరీ లో పెరిగిన మొక్కలు నాటి, పెంచవలసిన విధానం గురించి, ఫిష్ బోన్ విధానం లో, మొక్కలు నాట వలసిన విధానం గురించి మెళుకువల ను, నర్సరీ నిర్వాహకులకు తెలియ పరిచారు. అనంతరం నాటిన మొక్కలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా డి.ఎఫ్. ఓ. భీమయ్య మాట్లాడుతూ, పశువుల కాపలాదారులను మడ మొక్కలు ఉన్న చోటకు రానివ్వకుండా చూడాలని, వా రికి మడ మొక్కల ఉపయోగా లు తెలిపి, మత్స్యకార గ్రామ కాపులకు తెలపాలన్నారు. కా ర్యక్రమంలో ఐ.టి.సి.సీనియర్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ డి.సాయి గౌతమ్, జిల్లా సమన్వయ కర్త శవనం చంద్రా రెడ్డి, పి.సి.సూ రజ్ ప్రధాన్, సముద్ర తాబేళ్ల రక్షణ దళ సభ్యులు జయరాం, వెంకటేష్, జాలయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫామ్ కుట్టించుకునేం దుకు, రు.14వేల రోటరీ ఆర్థిక చేయూత




**చీరాల, సెప్టెంబర్ 21,పెన్ పవర్**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, నిరంతరం నిర్వ హిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా, చీరాల మండలం, దేవాంగపురి పంచాయతీ పరి ధిలోని, హస్తినాపురం జె.హె చ్.డి.డి.ఎస్. ప్రాథమిక పాఠశా ల విద్యార్థులకు, యూనిఫామ్ ను కుట్టించుకునేందుకు, రు.14వేల ఆర్థిక చేయూత ను అందించారు. ప్రభుత్వం అంద జేసిన 40 జతల స్కూల్ యూ నిఫారం దుస్తులను, కుట్టించు కొనుటకు, ఆర్థిక స్థోమత లేని వారికి, రోటరీ క్లబ్ సభ్యులు చీరాల కృష్ణమూర్తి, నక్కల సురేష్ బాబు ల ఆర్థిక సహ కారంతో రూ.14వేలు టైలర్ కి యిచ్చి, బట్టలు కుట్టించి, విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, పోలు దాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకట సురేష్, చీరాల కృష్ణ మూర్తి, మామిడాల శ్రీనివాస రావు, హెడ్ మాస్టర్ చుక్కా శ్రీనివాసరావు, ఉపాధ్యాయు లు, హరిప్రసాద్, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని టపాకాయలు సీజ్

### నిందితుడు అరెస్ట్



**పలమనేరు సెప్టెంబరు 21,(పెన్ పవర్)**

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వచేసిన టపాకాయలను సీజ్ చేశామని పెద్దపంజాని ఎస్.ఐ.సహదేవి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా అధికారులతో బాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి మోహన్ ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారం అందుకున్న అనంతరం.. మండలంలోని నిడిగుంట గ్రామంలో అనుమతులు లేకుండా టపాకాయలు అమ్ముతున్న స్థావరం పై మెరుపు దాడి చేశామన్నారు.ఇందులో గ్రామానికి చెందిన నాగేశ్వరయ్య తనయుడు వెంకటరమణ వద్ద అనుమతులు లేకుండా టపాకాయలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి విలువ సుమారు 3లక్షల,47వేల750 రూపాయలుగా ఉందన్నారు.టపాకాయలను సీజ్ చేసి నిందితునిపై కేసు నమోదు చేశామని ఆమె తెలిపారు.

## పౌష్టికాహారం పట్ల మక్కువ పెంచుకోవాలి

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 21:**

భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో పోషకాహార మాసోత్సవములు పల్లెకోన సెక్టార్ సూపర్వైజర్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ లలిత కుమారి పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ చిన్నారులకు ఇవ్వవలసిన పోషక ఆహారము అదేవిధంగా గర్భిణీలకు, బాలింతలకు ఇవ్వవలసిన పౌష్టిక ఆహారము గురించి మాట్లాడారు. అదేవిధంగా రక్తహీనత తగ్గించేందుకు ఆకుకూరలు,బీట్రూట్, క్యారెట్ల తో పాటు బెల్లం తీసుకోవాలని సూచించారు. బాలామృతం తో కేకులు తయారు చేసి, వాటి ద్వారా మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్లెకోన సెక్టార్ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

